సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉత్తరాంధ్ర
సోమవారం 21-4-2025
పేజీలు: 12

# గొప్ప పాలనాదక్షుడు చంద్రబాబునాయుడు

## కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు



శ్రీకాకుళం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్: గొప్ప ప్రజాపాలనాదక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. నారా చంద్రబాబునాయుడు 75వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా 80 అడుగుల రోడ్డులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ అధ్యక్షతన పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో... సమసమాజ మానవత్వపు భావనలతో... వెనుకడుగు వేయని పోరాటపటిమతో, సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో... కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే అధినేత, తెలుగు వెలుగు నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న ఆయన రాజకీయ (తరువాయి 2వ పేజీలో)

# సీఎం చంద్రబాబు కింద పనిచేయడం పూర్వజన్మ సుకృతం: హోంమంత్రి అనిత


2వ పేజీలో

## నేడు జీవీఎంసీలో 'పీజీఆర్ఎస్'

విశాఖపట్నం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్: జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం సోమవారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహిస్తామని విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.



# 'గ్రేటర్'లో అవిశ్వాసం నెగ్గడంలో ఫలించిన 'వంశీ' వ్యూహం!

- 'బెహరా'ను జనసేనలో చేర్చుకోవడంలోనూ కీలకపాత్ర
- ఆ కుటుంబంలోని ముగ్గురితోనే అవిశ్వాసంపై 'కూటమి' గెలుపు
- 'వంశీ' రాజకీయ చతురతతో 'కూటమి' హిట్
- విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ తీరుపై కార్యకర్తలు, అభిమానుల ప్రశంసల జల్లు

### ఉసురు తగులుద్ది: వంశీకృష్ణ

ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ అసెంబ్లీలో ఇప్పటికే వైసీపీకి తగిన శిక్ష పడిందన్నారు. కేవలం 11సీట్లకే పరిమితమైపోయి వైసీపీ అధోగతిపాలై పోయిన విషయం తెలిసిందేనన్నారు. తన జాతకం ప్రకారమే అంతా జరుగుతోందని, తనను అన్ని విధాలా ఇబ్బంది పెట్టిన వైసీపీకి దెబ్బకు దెబ్బ తీశానన్నారు. ఆ పార్టీకి కచ్చితంగా తన ఉసురు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. ఎక్కడైనా బొమ్మ బొరుసు ఉంటాయని, ఇప్పుడు రెండూ కూటమివేనంటూ చెప్పుకొచ్చారు. విశాఖ నగరాభివృద్ధి కోసం కూటమి పార్టీ తరపున మేయర్ అహర్నిశలూ ప్రయత్నిస్తారన్నారు. తామెవర్నీ ప్రలోభాలకు గురిచేయలేదని, వైసీపీపై నమ్మకం లేకపోబట్టే కార్పొరేటర్లంతా తమ వైపు చూస్తున్నారని స్పష్టం చేశారు. తాము గేట్లెత్తేస్తే ఆ పార్టీలో ఒక్కరు కూడా మిగలరని పేర్కొన్నారు.

(సూర్య ప్రధాన ప్రతినిధి-విశాఖపట్నం)

రాజకీయ నాయకులంటే పూర్వం కాకలు తీరిన నేతలుగానే చెప్పేవారు. విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టి కూటమి పార్టీలు ఆ మేయర్ పదవిని కైవసం చేయడంలో మాత్రం ఎమ్మెల్యే వంశీకృష్ణ ఇప్పుడు కాకలు తీరిన నేతలా మారారు. గత అనుభవమో..భవిష్యత్ వ్యూహమో తెలీదు గానీ ఆయన్ను ఇప్పుడంతా విశాఖ దేవుడే అంటున్నారు. విశాఖ మేయర్‌ను గద్దె దించి కూటమి నేతను ఆ కుర్చీలో కూర్చోబెట్టే విషయంలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శతశాతం విజయం సాధించారనే చెప్పొచ్చు. 74మంది కోరం ఉంటేనే అవిశ్వాసం గట్టెక్కుతామని లెక్కలు చెబుతుంటే కూటమి పార్టీల నేతల సహకారంతో సరిగ్గా ఆ 74మందినే శనివారం జీవీఎంసీకి తీసుకు వచ్చి మేయర్‌ను పక్కకు తప్పించడంలో వంశీ కీలక పాత్రే పోషించారని చెప్పొచ్చు. ఎత్తుకు పై ఎత్తు వేస్తూ విశాఖలో వైసీపీని చిత్తుచేయడంలో ఆయనిప్పుడు ఘన విజయం సాధించారని నేతలే చెబుతున్నారు. వాస్తవానికి వంశీకి ఎప్పటికైనా మేయర్ కుర్చీలో కూర్చోవాలనే ఆశ ఉండేది. వైసీపీ అధిష్టానం అప్పట్లో హామీ కూడా ఇచ్చింది. కానీ ఏళ్లతరబడి పార్టీని నమ్ముకుని, ఆర్థికంగా నష్టపోయినప్పటికీ వంశీని కాదని మేయర్ స్థానంలో వైసీపీ వేరే స్థానంలో కూర్చోబెట్టింది. కార్పొరేటర్‌గా గెలిచినా..నువ్వు కార్పొరేటర్‌వే అని కిందనే కూర్చోబెట్టేసింది. ఆయన అనుయాయులు అరిచిగీపెడితే ఎమ్మెల్సీ ఇచ్చి సైలెంట్ చేసేసింది. దీంతో వంశీ మనస్తాపం చెందిన కార్పొరేటర్ పదవికి రాజీనామా చేసేసి మొన్నటి ఎన్నికల్లో దక్షిణ ఎమ్మెల్యే (తరువాయి 2వ పేజీలో)

# క్యాంపులు.. రాయ'బేరాలు'.. కోట్లాది రూపాయలు

- అనుకున్నట్లే మేయర్ పీఠం.. కూటమి సొంతం
- అవిశ్వాసం నెగ్గేందుకు రూ.కోట్లు కుమ్మరించిన పార్టీలు
- కార్పొరేటర్ల కొనుగోలు నుంచి విదేశాల్లో పార్టీల వరకు భారీగా ఖర్చులు
- ఒక్కో కార్పొరేటర్‌కు రూ.5 నుంచి రూ.10 లక్షలు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

ఒక్కో కార్పొరేటర్‌కు రూ.5 నుంచి రూ.10 లక్షలు.. విదేశాల్లో పార్టీలకు లక్షలకు లక్షలు.. ఇదీ మేయర్‌పై అవిశ్వాస తీర్మానంలో తెరవెనుక జరిగిన రాయబా(బే)రాలు. జీవీఎంసీ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా మేయర్‌పై ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంలో నెగ్గేందుకు అన్ని పార్టీలు రూ.కోట్లు కుమ్మరించాయి. అడగందే అమ్మ అయినా పెట్టదు అన్నది నానుడి. కానీ జీవీఎంసీని కైవసం చేసుకోడానికి టీడీపీ, వైసీపీ పార్టీలు మాత్రం కార్పొరేటర్లు అడగకుండానే.. వరాలు వెదజల్లారు. కేవలం 11 నెలల్లో పదవీ కాలం ముగుస్తున్న సమయంలో ఒకవైపు రూ.లక్షలు.. మరోవైపు విదేశీయానంతో కార్పొరేటర్లు జాక్ పాట్ కొట్టేశారు. నగరాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి లేకుండా ఫారెన్‌లో కుటుంబాలతో కలిసి ఎంజాయ్ చేశారు. సాధారణ ఎన్నికలను సైతం తలదన్నేలా జరిగిన మేయర్‌పై అవిశ్వాస తీర్మానంలో అనుకున్నట్లుగానే పీఠాన్ని కూటమి కైవసం చేసుకుంది.

### కోట్లు కుమ్మరింపు

మేయర్ పీఠాన్ని దక్కించుకోడానికి కూటమి.. నెలబెట్టుకోడానికి వైసీపీ పార్టీలు చివరి వరకు తీవ్రంగా



శ్రమించాయి. మేయర్ సీటు చేజారి పోకుండా ఉండేందుకు వైసీపీ నెలన్నర ముందే క్యాంపు రాజకీయాలకు తెర తీసింది. దేశంలో అనేక రాష్ట్రాల్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతాలతో పాటు విదేశాలకు సైతం కార్పొరేటర్లను పంపించింది. ఈ 45 రోజులు కార్పొరేటర్లు వారి కుటుంబ సభ్యుల పూర్తి ఖర్చులు పార్టీ పెద్దలే భరించారు. తమ కార్పొరేటర్లు చేజారి పోకుండా రూ.2 లక్షలు నుంచి రూ.5 లక్షల వరకు ఇవ్వడంతో పాటు ప్రయాణాలు, క్యాంపులకు అవసరమైన అన్ని ఖర్చులు భారీగా పెట్టారు. ఫైవ్ స్టార్ వసతి.. దేశ, విదేశీ ప్రత్యేక వంటకాలు.. పర్యాటక ప్రాంతాల్లో ఆహ్లాదాలు.. ఇలా అన్నింటినీ కార్పొరేటర్లు ఎంజాయ్ చేశారు. అలాగే టీడీపీ కూడా మేయర్ పీఠం కోసం భారీగా వెచ్చించింది. వైసీపీ కార్పొరేటర్లను తమ వైపునకు తిప్పుకోడానికి ముందు రూ.5 లక్షలు ముట్టజెప్పింది. అయినప్పటికీ.. పూర్తి స్థాయిలో బలం లేకపోవడంతో చివర్లో కొంద మందికి రూ.10 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు ఆఫర్ చేసిందన్నది బహిరంగ రహస్యమే. అలాగే ఒకవైపు వైసీపీ.. తమ కార్పొరేటర్లను విదేశాలకు పంపించడంతో తమను కూడా విదేశీ ప్రయాణాలకు ఏర్పాట్లు చేయాలని కూటమి కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. దీంతో కూటమిలోకి వచ్చిన వైసీపీ కార్పొరేటర్లు తిరిగి పోకుండా.. వైసీపీ పెద్దలతో టచ్‌లోకి వెళ్లకుండా అందరినీ మలేషియాకు విమాన టికెట్లు తీసి పంపించింది. జనసేన, బీజేపీ కార్పొరేటర్ల ఖర్చులను సైతం టీడీపీ (తరువాయి 2వ పేజీలో)

## సీఎం చంద్రబాబు కింద పనిచేయడం పూర్వజన్మ సుకృతం: హోంమంత్రి అనిత

**విశాఖపట్నం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు నక్కపల్లి హోం మంత్రి అనిత క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత 75 కిలోల కేక్ కట్ చేసి, సీఎం చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. సీఎం పుట్టినరోజు నేపథ్యంలో పేదలకు అన్నసమారాధన నిర్వహించి, స్వయంగా భోజనాలు వడ్డించారు మంత్రి అనిత. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ నాకు దైవ సమానులైన చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని కోరుతున్నానని అన్నారు. చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, ఆయన హయాంలో పని చేయడం నా పూర్వజన్మ సుకృతమని చెప్పారు. భావితరాల భవిష్యత్ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న యోధుడు చంద్రబాబు అన్నారు. ఆయన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటికీ ప్రజలకు అండగా నిలిచారని, హుద్‌హుద్ వంటి విపత్తుల సమయంలో కూడా ఆయన ప్రజలకు తోడుగా నిలిచారు అని గుర్తు చేశారు. నేను చంద్రబాబుగారికి ఏకలవ్యశిష్యురాలినని, ఆయన్ను చూసి నేర్చుకుంటున్నానని చెప్పారు. రాబోయే తరాలకు చంద్రబాబు ఒక స్ఫూర్తిదాయకమన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, బంగారు కుటుంబంతో ప్రజల సంక్షేమం కోసం ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నారు అని మంత్రి అనిత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా, ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో దేవస్థానం అధికారులు, అర్చకులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో మంత్రి అనిత 101 కొబ్బరికాయలు కొట్టి, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. పూజ అనంతరం వేద పండితులు మంత్రికి ఆశీర్వచనాలు చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## కృష్ణపల్లి శివాలయంలో సినిమా సందడి



**పార్వతీపురం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ :** పార్వతీపురం కృష్ణ పల్లి శివాలయం లో స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చేతులు మీదుగా కొత్త సినిమా పూజ మహోత్సవం ఘనంగా జరిగింది.స్క్రీన్ ప్లే పిక్చర్స్ నిర్మాణ సారధ్యంలో ప్రవీణ్ కె వి సమర్పణలో నూతన నటీనటులు సాయి వర్మ. హర్షిత మేట్ల హీరో హీరోయిన్లుగా పరిచయం చేస్తూ చిరంజీవి (కృష్ణ పల్లి ) దర్శకత్వంలో గౌతమి శెట్టి, శాంతారామ్, రాజ్యలక్ష్మి , పండు కృష్ణ పల్లి.దీపు కుమార్ వైజాగ్ , హేమంత్ కుమార్ బోనెల. గౌతమి. భానుమతి..రామారావు,దుర్గారావు ప్రదీప్ కుమార్ ప్రసాద్ రాజాం బాలు సుడిగ్రాం. చలం మహేష్. .రాధా సంజీవరావు.తేజ, శ్రీను పల్ల, సాయి లంక ముఖ్య తారాగనంతో ఈరోజు పూజ కార్యక్రమం జరిపించి మహూర్తపు షాట్ చిత్రించారు. కథ స్క్రీన్ ప్లే. కె.నవరాజు . టీ దిలీప్ కుమార్. పి.శంకర్. ప్రొడక్షన్ మేనేజర్..రెడ్డి . సంపత్ కుమార్. కెమెరా ఎడిటింగ్.కరుణ్ కుమార్, తాడేపల్లిగూడెం. మ్యూజిక్ డైరెక్టర్ అర్జున్,ఫైట్ మాస్టర్ జానీ,కాస్ట్యూమ్ మేనేజర్ రవి తేజ ,(డైరెక్షన్ విభాగం. సుభాష్ కుమార్ ఉదయ్.)నిర్మాత ప్రవీణ్ మాట్లాడుతూ దర్శకుడు చెప్పిన కథ నచ్చుటంతో మంచి నటీనటులును ఎంచుకుని ఈ సినిమా నిర్మాణం చేయటం ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు మాట్లాడుతూ ఇది ఒక పల్లెటూరి కథ, ఇందులో లవ్ సెంటిమెంట్ కామెడీ ఫ్యామిలీ డ్రామా తో మంచి కథతో నూతన నటీనటులు అయినప్పటికీ మా కథకు అనుగుణంగా ఉండే యాక్టర్స్ తో సినిమా ఆదివారం ప్రారంభోత్సవం జరిగించుకోవడం చాలా ఆనందంగా ఉంది.నాకు అవకాశం ఇచ్చిన నిర్మాతలకు నాకు సహకరించి నటిస్తున్న నటీనటులకు నాతో పని చేస్తున్న తోటి డైరెక్షన్ డిపార్ట్మెంట్ కి సాంకేతిక నిపుణులుకు కృతజ్ఞతలు ఈ సినిమాని త్వరగా షూటింగ్ పూర్తి చేసి మీ ముందుకు తేవాలని ఈ సినిమా ద్వారా మంచి విషయం అందరు అందుకోవాలని దేవున్ని కోరుకుంటూ ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకున్నారు.

## పాచిపెంటలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం వేడుకలు



**పాచిపెంట, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పాచిపెంట గ్రామంలో ఆదివారం తెలుగు తమ్ముళ్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ను ఘనంగా నిర్వహించారు. మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరియు మాజీ ఎంపీపీ పిన్నింటి ఈశ్వరరావు ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు తెలుగు తమ్ముళ్లకు మరియు ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పిన్నింటి ఈశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో జీవించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ సంక్షేమ పథకాలను కూడా అమలు చేశారని తెలిపారు. ఈ జన్మదిన వేడుకలలో మాజీ వైస్ సర్పంచ్ మట్టపర్తి సాయిబాబా, తెలుగుదేశం పార్టీ నాయకులు కొండంగి నాయుడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షకు 439 హాజరు




**సీతంపేట ఏప్రిల్ 20 మేజర్ న్యూస్:** 5వ తరగతి సంబంధించి 210 మందికి గాను 186 మంది , 6వ తరగతి కి 196 మందికి గాను 172 మంది , 7వ తరగతి 27 మందికి గాను 24 మంది, 8వ తరగతి 60 మందికి 56 మంది 9వ తరగతి 02 మందికి గాను 01, - మొత్తం 495 మంది కేటాయించగా 439 మంది విద్యార్ధులు పరీక్షకు హాజరైనారు చీఫ్4399 సూపరింటెండెంట్ ప్రిన్సిపాల్ అరుణజ్యోతి ,పరీక్షలు అబ్జర్వటర్ ప్రిన్సిపాల పి.సూర్యకుమారి (బాలికల గురుకుల కళాశాల ) పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**పాలకొండ, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం,కార్యకర్తల గుండెచప్పుడు, నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం పురస్కరించుకుని పాలకొండ మండల కేంద్రంలో తూర్పు కాపు రాష్ట్ర డైరెక్టర్, పాలకొండ మండల పార్టీ అధ్యక్షులు గండి రామినాయుడు ఆధ్వర్యంలో పాలకొండ ఏరియా ఆసుపత్రిలో 200 మందికి పండ్లు, రొట్టెలు పంచిపెట్టడంజరిగింది. అలాగే కోనేటిరాయుని చెరువు గట్టు పై గల లైబ్రరీ ఆవరణలో అన్నదాన కార్యక్రమం జరిగింది.

(మొదటి పేజీ తరువాయి)

## ఫలించిన 'వంశీ' వ్యూహం!

అయిపోయారు. గోడకు కొట్టిన బంతిలా రాజకీయ చతురతతో బయటపడ్డారు. అంతేనా ఇప్పుడు కూటమి పార్టీ సాధించిన విజయంలో ఫలితాలు సాధించారు. తనకు కావాల్సిన మనిషిని మేయర్ కుర్చీలో కూర్చోబెట్టనున్నారు.

### వ్యూహం..ప్రతి వ్యూహం

..గతంలో జీవీఎంసీలో వైసీపీకి 58స్థానాలొచ్చాయి. కానీ ఒకొక్కరుగా పార్టీని వీడి కూటమివైపు కార్పొరేటర్లు చేరసాగారు. దీంతో వైసీపీ, కూటమి పార్టీలు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ తమ బలాన్ని కాపాడుకునే ప్రయత్నాలు మొదలెట్టారు. విశాఖ మేయర్‌పై అవిశ్వాసం ప్రకటించడంలోనూ, కోరానికి సరిపడా కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యుల్ని జీవీఎంసీకి తీసుకు రావడంలోనూ వంశీ అద్భుతంగా పని చేశారు. క్యాంపు రాజకీయాలు నడిపినా ఎవరికి వారే సై అంటూ సవాల్ విసురుకున్నారు. ఈ యుద్ధంలో వంశీ తన చిరకాల ప్రత్యర్థి అయిన వైసీపీని కిందకు దించేశారు. నగరంలో పేరొందిన 'బెహరా' కుటుంబాన్ని, సాక్ష్యాత్తూ పవన్ కల్యాణ్‌పైనే ఎమ్మెల్యేగా గెలిచిన తిప్పల నాగిరెడ్డి కొడుకు వంశీరెడ్డిని జనసేన వైపునకు తీసుకు రావడంలో వంశీ కీలకపాత్ర పోషించారు. దీంతో మేయర్‌పై అవిశ్వాస తీర్మానంలో కూటమి విజయం నల్లేరుపై నడకే అయ్యింది. వైసీపీ తన మేయర్ సీటును చేజేతులా వదిలేసుకుంది. ఆఖరి నిమిషం వరకు టెన్షన్ వచ్చినా కూటమి తరఫున వంశీ మాత్రం సావధానంగా తన పని తాను చేసుకుపోయారు. ఆఖరిలో హ్యాండిచ్చిన భూపతిరాజు సుజాత గైర్హాజరైనప్పటికీ ఆమె స్థానంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమార్తె, కార్పొరేటర్ లక్ష్మీ ప్రియాంకను తెరమీదకు తెచ్చి, వైసీపీకి రాజీనామా చేయించి, కూటమికే ఆమె మద్దతు పలికేలా కూడా వంశీ చేయగలిగారు.

## క్యాంపులు.. రాయ'బేరాలు'.. కోట్లాది రూపాయలు

నాయకులే భరించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఆ పార్టీ రూ.5 కోట్లకు పైనే వెచ్చించినట్లు టీడీపీలోనే నేతలు చెవులు కొరుకుంటున్నారు. ప్రధానంగా మేయర్ సీటు ఆశిస్తున్న పీలా శ్రీనివాసరావు మెజార్టీ వ్యయాన్ని భరించినట్లు సమాచారం. వైసీపీ కార్పొరేటర్లకు తాయిలాలు, విదేశీయాన ఖర్చులకు నోట్ల కట్టలను వెదజల్లినట్లు టాక్ వినిపిస్తోంది.

### పదవి కోసమేనా..?

జీవీఎంసీ పాలకవర్గం పదవీ కాలం ఇంకో 11 నెలల్లో ముగుస్తుంది. ఇంత తక్కువ కాలం పదవి కోసం రూ.కోట్లు కుమ్మరించడం గమనార్హం. పదవి, ప్రతిష్టల కోసం ఇంత ఖర్చు చేశారా? లేదా ఈ 11 నెలల్లోనే అంతకు మించి సంపాధించుకోవచ్చనే ఆలోచనలో ఉన్నారా? అన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈ అవిశ్వాస తీర్మానంపై టీడీపీ అధిష్టానం పెద్దగా దృష్టి పెట్టలేనట్లు తెలుస్తోంది. స్థానికంగా కొందరు ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు వైసీపీ మేయర్‌ను గద్దె దించాలన్న లక్ష్యంతో ఈ అవిశ్వాసానికి పూనుకున్నట్లు సమాచారం. ఇందుకు అవసరమయ్యే ఖర్చును సైతం పార్టీ నుంచి కాకుండా స్థానిక నేతలే సమకూర్చుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. నాలుగు సంవత్సరాలకు పైగా జీవీఎంసీలో అధికారం వెలగబెట్టిన వైసీపీ అనేక అక్రమాలకు పాల్పడిందని, విశాఖ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని, అందుకే అవిశ్వాసం పెట్టామని కూటమి పార్టీలు పేర్కొంటున్నాయి. వైసీపీకి భిన్నంగా ఈ 11 నెలల కాలంలో మేయర్ సీటులో కూటమి ఎటువంటి అద్భుతాలు చేస్తుందో వేచి చూడాలి మరి.

## గొప్ప పాలనాదక్షుడు చంద్రబాబునాయుడు

ప్రస్థానం ఒక సుదీర్ఘ గాథ అని కొనియాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతూ.. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, తనదైన ముద్ర వేశారని అన్నారు. ఆయన రాజకీయ చతురత, పరిపాలనా దక్షత, ప్రజలను మెప్పించే వాక్చాతుర్యం ఆయనను ఒక ప్రత్యేక నాయకుడిగా నిలిపాయని పేర్కొన్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అన్నాక్యాంటీన్ వద్ద పేదలకు భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా.. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. సైబరాబాద్ నిర్మాణం, హైటెక్ సిటీ స్థాపన ఆయన విజన్‌కు నిదర్శనాలని అన్నారు. ఆయన పరిపాలనా విధానాలు, సంస్కరణలు ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితంలో ఎన్నో విజయాలు సాధించారన్నారు. ఆయన ప్రజల నాడిని పసిగట్టగల సమర్థుడని, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఆయన విధానాలు రూపొందించగలరని కొనియాడారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలను ప్రజలు ఆమోదించేలా చేయగలరని, ఆయన రాజకీయ వ్యూహాలు, ప్రత్యర్థులను ఎదుర్కొనే తీరు ఎంతోమందికి ఆదర్శం అని పేర్కొన్నారు.




# ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



పరవాడ , ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ : మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం జరిగిన ఒక కార్యక్రమంలో పెందుర్తి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గండి బాబ్జి కుమారుడు గండి వంశీ హాజరై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రోగులకు పండ్లు రొట్టె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పైల జగన్నాథరావు, మాసవరపు అప్పలనాయుడు మండల పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నూరు వెంకటరమణ స్థానిక నాయకులు పైల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

రావికమతం ఏప్రిల్ 20 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గంజి వారి రామాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. తమ అభిమాన నాయకుడు చంద్రబాబు నాయుడు పూర్ణాయిష్ తో , సుఖ సంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రిలోని రోగులకు పళ్ళు పాలు , రొట్టె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొంప ఎంపిటిసి గెంజి సూర్యనారాయణ, సూపర్ సర్పంచ్ గెంజి సూర్యనారాయణ, సూపర్ ఎంపీటీసీ



వేపాడ నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు గెంజి ఈశ్వరరావు, ఉప్పునూరి నాగేశ్వరరావు, జనసేన నాయకులు ముక్కా రామ సూరి, తలాటం సూరిబాబు , తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు



అనకాపల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల తో స్థానిక జనసేన పార్టీ కార్యాలయం లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విజన్ 2020 అన్న విజన్ 2047 అన్న కూడా అయన దూర దృష్టి తో ఆలోచన చేసి అభివృద్ధి చేసి చూపించే తత్వం ఉన్న నాయకుడు అని, పరిపాలన దక్షతకు కు మారుపేరు చంద్రబాబు నాయుడు అని అన్నారు అందుకే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూడా రాష్ట్రం లో పాలనా వ్యవస్థ గడిలో పడాలి అంటే చంద్రబాబు నాయకత్వం అవసరం అని ఈ మైత్రి బంధం ఇలాగే కొనసాగాలని అన్నారు అని అన్నారు తరువాత కార్యాలయం లో కూటమి నేతలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, అనంతరం స్థానిక చోడవరం బస్సు స్టాప్ దగ్గర ప్రజానీకానికి స్వీట్లు అందచేసి వారితో కలిసి కేక్ కట్ చేసి సందడి చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం పార్టీ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింహాచలం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జి సి సి చైర్మన్ యం వి వి ప్రసాద్.

కొయ్యూరు ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ :రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా మాజీ జిసిసి చైర్మన్ ఎంవివి ప్రసాద్ ఆది వారం సింహాచలం లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.ఆంధ్ర రాష్ట్రాన్ని



అభివృద్ధి పదంలో నడిపించే ఏకైక వ్యక్తి నారా చంద్రబాబు నాయుడే నని అటువంటి మహోన్నత మైన వ్యక్తి నిండు నూరేళ్ళు ఆయురా రోగ్యాలతో ఆనందం గా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ట్రైకార్ చైర్మన్ దారునాయక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు.

## 75 కేజీల అతిపెద్ద కేక్ కటింగ్, భారీ అన్నదానం కార్యక్రమం

నర్సీపట్నం ఏప్రిల్ 20 మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి 75వ పుట్టినరోజు సందర్భంగా, నర్సీపట్నం మున్సిపాలిటీలో గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు అంగరంగ వైభవంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 75 కేజీల భారీ కేకును మున్సిపాలిటీ 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేష్ కట్ చేశారు. అనంతరం నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన పి4 మోడల్ ద్వారా, 2047 నాటికి మున్సిపాలిటీ మరియు గ్రామంలోని కొన్ని పేదరిక కుటుంబాల బంగారు భవిష్యత్తుగా కుటుంబాలుగా తీర్చిదిద్దాలన్న సంకల్పానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను అంటు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వేడుకలకు హాజరైన కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున టపాసులు కాల్చి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ 24 వ వార్డుకు సంబంధించిన పిల్లి మహేశ్వరరావు కు ముఖ్యమంత్రి సహాయనిధి




1,18,000/- రూపాయల చెక్కును రాజేష్ బాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చింతకాయల రాజేష్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నిండు నూరేళ ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పుట్టినరోజు సందర్భంగా విందు భోజనంగా 'అన్నదాన కార్యక్రమాన్ని' నిర్వహించారు. వందలాది మంది ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఇన్చార్జిలు, సీనియర్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సేవలు, అభివృద్ధి పట్ల తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా రాష్ట్ర ముఖ్య మంత్రి జన్మదిన వేడుకలు

కొయ్యూరు ఏప్రిల్ 20మేజర్ న్యూస్:తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఏపీ టూరిజం డైరెక్టర్,రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సీతారాముల వారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కేకు ను కోసి కార్యకర్తలకు,నాయకులకు మిఠాయిలు పంచిపెట్టారు.అలాగే స్థానిక ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దార్శనికుడు,రాజకీయ దురందరుడు, అభివృద్ధి కి చిరునామా అయినటువంటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో కలకాలం చల్లగా ఉండి ఇటువంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నాయకులు



కార్యకర్తలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కోడ వెంకట సురేష్ కుమార్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రు రామ్మూర్తి, కొయ్యూరు మండల పార్టీ అధ్యక్షులు గెలిసింగి సత్యనారాయణ, నాయకులు పోట్నూరు సన్యాసిరావు, యూనిట్ ఇంచార్జ్ తామర మూర్తి బాబు, అబ్బాయిరెడ్డి, మాజీ ఎంపిటిసి వరహాలు బాబు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లో వోల్టేజ్ సరఫరాతో గిరిజనులు ఇక్కట్లు

రావికమతం ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ : చీమల పాడు గ్రామం కటారి వీధి లో లో వోల్టేజి విద్యుత్ సరఫరా వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నల్లి కళ్యాణం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతం లో గ్రామం మొత్తానికి త్రీఫేస్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరా నేపథ్యంలో ఎటువంటి లో ఓల్టేజ్ లేదని గిరిజనులు తెలిపారు. ఇటీవల వీధికి త్రీఫేస్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ నుంచి వచ్చే సరఫరా నిలిపివేసి కొత్తగా సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసిన తర్వాత తమకు కష్టాలు మొదలయ్యాయని వాపోయారు. విద్యుత్ శాఖ అధికారులు ఏ కారణం చేత విభజన చేశారో తెలియజేయడమే నల్లి కళ్యాణం తదితరులు చెప్పారు. యధావిధిగా తమ విధికి పూర్తిస్థాయి విద్యుత్ సరఫరా చేయాలని కోరుతున్నారు.



# ఇరు వర్గాల మధ్య వివాదం వ్యక్తికి గాయాలు

రావికమతం ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ : ఇరు వర్గాల మధ్య మనస్పర్థలతో తలెత్తిన వివాదం లో తలారి చిన్నారావు తలకు తీవ్ర గాయాలు. మొట్టవానిపాలెం గ్రామానికి చెందిన చి న్నారావు ఆదివారం తన పశువుల పాక వద్ద తలెత్తిన వివాదంలో మరొక వర్గానికి చెందిన వ్యక్తులు దాడి చేయడంతో తలపై తీవ్ర గాయాలయ్యాయి. చిన్నారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని ఎస్సై ఎం. రఘువర్మ తెలిపారు.



## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**బాడంగి, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆదివారం సందర్భంగా వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బొబ్బిలి బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు గెస్ట్ హౌస్‌లో టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు తెంటు రవిబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపుతూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా తెంటు రవిబాబు మాట్లాడుతూ, “ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 ఏళ్ల వయసులోనూ నూతన ఉత్సాహంతో ప్రజాసేవ చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న దూరదృష్టి గల నాయకుడు. ఆయన అనుభవం రాష్ట్రానికి వెలకట్టలేనిది. ఆయన కలలు నిజం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు” అని ఆయన అన్నారు.వేడుకల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు కూడా చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు, టిడిపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్ సత్యం, మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు, బాడంగి కోడూరు ఎంపీటీసీలు దేవరపల్లి శ్రీనివాసరావు మరిపి రమేష్ వై, లక్ష్మి, సర్పంచ్ ఆవు సత్యనారాయణ, రైతుల జట్టు ఎఫ్ పి ఓ ఎల్ ఈశ్వరరావు మండలంలోని టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



**బాడంగి, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** జాతీయ అగ్ని మాపక వారోత్సవాలలో భాగంగా ఆదివారం చివరి రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రామ సూర్యరావు ఆధ్వర్యంలో డొంకిని వలస(ఆర్ ఎస్)అగ్నిమాపక కేంద్రం వద్ద ఫైర్ సేఫ్టీ డ్రిల్ ను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన నీటిలో ప్రమాదాలు నివారణ, ఫ్యాక్టరీ, గృహాలు,వ్యాపార సముదాయాలు, గోదాములలలో అగ్ని ప్రమాదాలు జరగటానికి కారణాలు వాటిని ఎలా నివారించాలో ప్రాక్టికల్ గా వివరించారు ప్రజలంతా అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు అగ్ని ప్రమాదాల నివారణపై ఆయన చుట్టుప్రక్కల గ్రామాల వారికి అవగాహన కల్పిస్తూ ఇల్లు,వంటగదిలో గ్యాస్ ప్రమాదాలు, ఎలక్ట్రికల్ ప్రమాదాలు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన ప్రయోగ పూర్వకంగా చేసి చూపించారు ఈ కార్యక్రమం లో వారి తో పాటు ఫైర్ సిబ్బంది చుట్టుప్రక్కల వీర సాగరం లక్ష్మీపురం పెద్దపల్లి డొంకిని వలస తదితర వివిధగ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**పూసపాటిరేగ, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** మండలంలో రెల్లివలసలో తెదేపా నాయకులు నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆదివారం పాల్గొన్నారు. తెదేపా నాయకులు వెంపడాపు సూర్యనారాయణ, ఇజ్రోతు ఈశ్వర రావు, స్థానిక సర్పంచ్ అప్పలరాజు, జనసేన నాయకుడు పతివాడ శ్రీనివాసరావులతో కలిసి స్థానిక రామాలయంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా సమర్ధ పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే మాధవి కితాబ్ ఇచ్చారు. అనంతరం కేకు కట్ చేసి తెదేపా నాయకులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. అదేవిధంగా కుమిలి గ్రామంలో కూడా తెదేపా నాయకుడు దల్లి ముత్యాల రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు లక్ష్మణరావు, రమేష్, రాజు నాయుడు, గౌతమ్ రెడ్డిలతో కలిసి పందుమిర్చి భగవాన్ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. చంద్రబాబు నాయుడు మరిన్ని పుట్టినరోజులతోపాటు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చెందేలా భగవంతుడు మరింత ఆరోగ్యాన్ని కల్పించే సేవలు అందించాలని ప్రత్యేక పూజల్లో భగవంతున్ని వేడుకొన్నారు. అనంతరం పేదలకు పండ్లు రొట్టెలను పంపిణీ చేశారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



**నెల్లిమర్ల, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎమ్మెల్సీ డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు(సురేష్ బాబు) చెప్పారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపు పేటలో సాధనా యువజన సంఘం ఉపాధ్యక్షుడు నల్లి ఉమా శంకర్ జ్ఞాపకార్థం ఆ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఎమ్మెల్సీ ప్రారంభించారు. అనంతరం సురేష్ బాబు స్వయంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకరు చేసే రక్తదానం ఎందరివో ప్రాణాలు కాపాడుతుందన్నారు. సాధనా ఉపాధ్యక్షుడు ఉమాశంకర్ జ్ఞాపకార్థం శిబిరం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. అనారోగ్యంతో మృతి చెందిన నల్లి ఉమాశంకర్ కుటుంబానికి రూ. లక్ష తన వంతు ఆర్థిక సాయంగా ఎమ్మెల్సీ అందజేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, సాధనా అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్, స్థానిక పెద్దలు పోలుబోతు రామారావు, ఆరిపాక శ్రీనివాసరావు, నల్లి శ్రీను, అప్పలరాజు, తుమ్మ నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు



**పూసపాటిరేగ, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** పూసపాటిరేగలో తెదేపా నాయకులతో కలిసి మార్క్ఫెడ్ రాష్ట్ర చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కరోతు బంగారు రాజు స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో పురస్కరించుకొని ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. 75 ఏళ్ల వయసు గల చంద్రబాబు నాయుడుకు రాష్ట్రాన్ని పరిపాలించేందుకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దుతారన్న ఆశాభావాన్ని బంగారు రాజు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చిన్నం నాయుడు, తమ్మి నాయుడు, ప్రసాద్ రావు, శంకర్రావు, భూలోక, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**బొబ్బిలి ఏప్రిల్ 20: మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యుల ద్వారా అనేక చోట్ల సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కె కె రంగారావు (బేబినాయన) పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సంధర్భంగా ఆదివారం బొబ్బిలి దక్షిణ దేవిడీ జంక్షన్లో గౌరవ ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) మహాన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుంచి టీడీపీ కుటుంబసభ్యుల ద్వారా అనేక చోట్ల సేవా కార్యక్రమాలను జరిపించారు.ఉదయం గం.08:00 లకు హ్యాండ్ ఇన్ హ్యాండ్ సంస్థలో పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఉదయం గం.10:00 లకు బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రిలో తెలుగు మహిళలు ద్వారా రోగులకు పండ్లు, పోషక పదార్థాలను అందింపజేశారు. మధ్యాహ్నం గ?12:00 లకు ఎయిమ్ ఫర్ సేవా సంస్థలో పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.మధ్యాహ్నం గం?12:30 లకు దక్షిణ దేవిడీ జంక్షన్లో ప్రారంభమైన మహాన్నదానం కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబీనాయన స్వయంగా పాల్గొని ప్రజలకు భోజనాన్ని వడ్డించారు.ఈ కార్యక్రమాలలో టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం



**బొబ్బిలి, ఏప్రిల్ 20: మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికల లో భాగంగా విజయనగరం జిల్లా యూనిట్ లో భాగంగా, జిల్లాలో ఉన్న మొత్తం మూడు డివిజన్ లకు గాను, బొబ్బిలి రెవెన్యూ డివిజన్ యూనిట్ కు సంబందించి ఎన్నికలు ఆదివారం విజయనగరం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినవి. బొబ్బిలి రెవిన్యూ డివిజన్ యూనిట్ రెవిన్యూ అషోసియేషన్ అధ్యక్షులుగా శ్రీమతి ఆకుల సులోచనా రాణి, (తహసీల్దార్, రామభద్రపురం), అషోసియేషన్ అషోసియేట్ అధ్యక్షులుగా బలివాడ గౌరీశంకర రావు ,(ఎన్నికలు ఉప తహసీల్దార్, బొబ్బిలి), అషోసియేషన్ జనరల్ శక్రటరీగా గొంగాడ సత్యనారాయణ (ఉప తహసీల్దార్, తెర్లాం) మరియు మిగతా 8 మంది కార్యవర్గ సభ్యులు కలిపి మొత్తం 11 మంది బొబ్బిలి రెవిన్యూ డివిజన్ యూనిట్ తరపున ఎన్నిక కాబడినారు.ఎన్నిక కాబడిన కార్యవర్గ సభ్యులు అందరినీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవిన్యూ సర్వీసెస్ ఉపాధ్యక్షులు మరియు పార్వతీపురం మన్యం జిల్లా ఏపీ ఆర్ ఎస్ ఏ అధ్యక్షులు గొట్టాపు శ్రీరామమూర్తి, విజయనగరం జిల్లా అధ్యక్షులు తాడ్డి గోవింద టాప్, ఇతర జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా రెవెన్యూ ఉద్యోగులు అభినందనలు తెలియజేసారు.

## ఎరుకల పాకలు ప్రభుత్వ పాఠశాలలోనే 1 నుండి 5 వరకు తరగతులు నిర్వహించాలి



**బాడంగి, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** మండలంలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ మధుర గ్రామమైన ఎరుకులపాకలు గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలోనే ఒకటి నుండి 5వ తరగతి వరకు తరగతులు నిర్వహించాలని టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ మరియు గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు అన్నారు గత వైకాపా ప్రభుత్వము జీవో నెంబర్ 117 ను అమలు చేసి నిరు పేద కుటుంబానికి చెందిన విద్యార్థులంతా కలిసి ఒకే దగ్గర చదివినటువంటి ఎరుకులపాకలు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను మూడు నాలుగు ఐదో తరగతి విద్యార్థులను ప్రక్క పంచాయతీ గజరాయుని వలస గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు తరలించారని ఈ పేద విద్యార్థులంతా ప్రమాదకరమైన హైవే రహదారిపై రోజు చదువు కోసం వెళ్లి రావలసి వస్తుందని దీనివలన ఎప్పుడు ఏ ప్రమాదం వస్తోందో నాని విద్యార్థులు తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు వారిని రోజు పాఠశాలకు దగ్గరుండి తీసుకెళ్లి తీసుకొని రావాలంటే మేమంతా ఎస్టి కులానికి చెందిన నిరు పేదలమని ప్రతిరోజు కష్టపడి పని చేస్తే కానీ కడుపు నిండదని కావునా కూటమి ప్రభుత్వం మరలా తీసుకొచ్చిన జీవో నెంబర్ 117 ఆల్టర్నేటివ్ కూడా మా పేద గిరిజన విద్యార్థులకు అనుకూలంగా లేదని కావున నేటి ప్రభుత్వం తక్షణమే స్పందించి మండలంలో గల ఏకైక గిరిజన గ్రామమైన ఎరుకులపాకలు గ్రామంలో ఉన్నా మా పాఠశాల కు ఆ కొత్త జీవోను వర్తించేటట్లు చేయవద్దని ఈ నిరుపేద గిరిజన విద్యార్థుల కోసం ఎరుకుల పాకలులోనే ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు తరగతులు నిర్వహించాలని పాలవలస గౌరు, గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి తోపాటు ఆ గ్రామ ప్రజలంతా కోరుతున్నారు

# కబ్జా కోరల్లో చెరువులు, ప్రభుత్వ స్థలాలు

- నాయకుల ప్రమేయంతో అడ్డుకోలేని అధికారులు
- రోజురోజుకు జోరుగా సాగుతున్న ఆక్రమణలు
- విస్మయము వ్యక్తం చేస్తున్న పట్టణవాసులు



**నరసన్నపేట ఏప్రిల్ 20 మేజర్ న్యూస్:** నరసన్నపేట పట్టణ పరిసర ప్రాంతాలలోని అన్ని చెరువులు, ప్రభుత్వ స్థలాలు, వంశధార కాలువలు, పోరంబోకు స్థలాలు కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి . పరిరక్షించవలసిన అధికారులు, నాయకులు కబ్జాదారులకు సహాయ సహకారాలు అందించడంతో అన్ని చెరువులు అన్యాక్రాంతం అయ్యాయి, అవుతున్నాయి. ప్రభుత్వాలు మారినా కబ్జాల తీరు మారలేదని అపవాదు మూట కట్టుకోవలసిన సమయం అధికార పార్టీ నాయకులకు ఆసన్నమైంది. చెరువు గర్భాలలో నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు ఆక్రమణలు అధికార పార్టీ నాయకులు ప్రోత్సహిస్తున్నారని ప్రజల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆక్రమణ వైపు అధికారులు వెళ్లకుండా కట్టడి చేస్తున్నారనే సమాచారం గుప్పుమంటుంది. ఏమీ చేయలేని పరిస్థితిలో రెవెన్యూ గ్రామపంచాయతీ, అధికారులు ఆక్రమణలపై నోరు మెదపలేక నిర్లిప్తముగా వ్యవహరిస్తున్నారనే భావన ప్రజల్లో ఉంది. గత ప్రభుత్వం ఆక్రమణలకు ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వ స్థలాలను చెరువులను అక్రమ కట్టడాలకు ధారా దత్తం చేస్తున్నారని నేటి పాలకపక్ష నేతలు పలుమార్లు వ్యతిరేకించారని, ప్రస్తుతం నరసన్నపేట పట్టణంలో బహిరంగ ఆక్రమణలు జరుగుతున్నా నోరు మెదపడం లేదని విపక్ష నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. మారుతీ నగర్ 1వ వీధిలో ప్రభుత్వ స్థలాన్ని హస్తగతం చేసుకున్నారని, జాతీయ రహదారికి అనుకుని పలు ప్రాంతాలలో ఆక్రమణలు జరుగుతున్నాయని, నరసన్నచెరువు గర్భంలో నిర్మాణాలు జోరుగా సాగేందుకు అధికారపక్ష నేతలు సహకరిస్తున్నారని, స్థానిక శ్రీదేవి నగర్ ప్రాంతంలో ఇటీవల ప్రారంభమైన నిర్మాణంలో ప్రభుత్వ స్థలం ఉందని, సౌభాగ్య లక్ష్మీ కల్యాణ మండపం ప్రాంతంలో వంశధార కాలువ స్థలం కబ్జా కోరల్లో సంపూర్ణంగా చిక్కుకుందని, జామియా మసీదు ప్రాంతంలోని చెరువు ప్రాంతంలో ఆక్రమణలు పెరిగాయని, రాజుల చెరువు గర్భంలోఅనేక ఆక్రమణలు కొనసాగుతున్నాయని, గాంధీనగర్ 4వ వీధిలో గ్రామపంచాయతీ గుర్తించిన రిజర్వ్ స్థలం, పైడితల్లి ఆలయం వద్ద నీళ్ల ట్యాంకు పక్కన గతంలో గ్రామపంచాయతీ అడ్డుకున్న ఆక్రమణ నేడు రేకుల షెడ్డుతో దర్శనమిస్తుందని, శివనగర్ కాలనీ, గోరువాని చెరువు ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలు సాగిపోతున్నాయని, విపక్ష నేతలు గట్టిగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నాయకులు చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలపై దృష్టి సారించి ప్రభుత్వ స్థలాలను, బంజరు భూములను, చెరువులను, పోరం పోగు స్థలాలను పరిరక్షించాలని స్థానిక పట్టణ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. భావితరాల మనుగడకు, జంతు పక్షజాలాల జీవన గమనానికి బహిరంగ స్థలాలు చెరువులు అవసరాన్ని గుర్తించిన మన పూర్వీకులు వాటిని అందరి ఉపయోగం కోసం, ప్రకృతి పరిరక్షణ కోసం నిర్మించి వాటి రక్షణకు చట్టపరమైన చర్యలు చేపట్టారు. నేటి జనం, నాయకులు, అధికారులు స్వార్థ ప్రయోజనాలతో ప్రకృతి ప్రకోపానికి కారణభూతుల వుతున్నారు. సామాజిక స్పృహతో ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించవలసిన బాధ్యత గుర్తెరిగి చెరువులు ప్రభుత్వ స్థలాల కబ్జాలకు ప్రోత్సాహాలు తగ్గించాలని మేధావులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలపరుస్తాం

### - కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా పండుగ



రణస్థలం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్: ఎచ్చెర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రణస్థలం మండలంలో రణస్థలం గ్రామంలో జెండా పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అంబటి కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని రాష్ట్రంలో వైఎస్ షర్మిల నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేస్తామని రానున్న ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ దానికి మీ అందరి సహాయ సహకారాలు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆబోతుల వెంకట నాయుడు, డిసిసి ఉపాధ్యక్షులు ఇజ్జురోతు రమణ కార్యనిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు అంబటి దాలి నాయుడు జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు చాన్ బాషా ఆముదాలవలస నియోజకవర్గ కోఆర్డినేటర్ బొత్స వెంకటరమణ పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




### నేడు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా పర్యటన

శ్రీకాకుళం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేడు జిల్లా లో పర్యటించనున్నారు. ఈ పర్య టనలో భాగంగా మంత్రి జిల్లాలోని ముఖ్యమైన నీటిపారుదల ప్రాజెక్టులను సందర్శించి, వాటి పురోగతిని సమీక్షిస్తారు. అలాగే, సంబంధిత శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి, ప్రాజెక్టుల అమలులో ఉన్న సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటారు. మంత్రి ఉదయం రాజమండ్రి నుండి శ్రీకాకుళం చేరుకుని, వంశధార ఎడమ కాలువహిరమండలం రిజర్వాయర్ పనులను తనిఖీ చేస్తారు. అనంతరం, జిల్లా పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన తర్వాత, విజయనగరంకు బయలుదేరుతారు.

### ప్రజలకు సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం



ఆమదాలవలస, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఆమదాల వలస పట్టణంలో ఆదివారం టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల కేక్ ని కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యునతి కొరకు ప్రతి క్షణం ఆలోచించే వ్యక్తి, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్రన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపారని, రాష్ట్రం బాగుండాలంటే భవిష్యత్ తరాలు బాగుండాలన్నా మళ్ళీ సీఎంగా చంద్రబాబు నాయుడు ఉండాలని తెలిపారు. ప్రజల కష్టాలు తెలుసుకొని వారికి పథకాలు అందించే నాయకుడు చంద్రబాబు అన్నారు. సంస్కరణలతో రాష్ట్రం దశ దిశ మార్చిన వెజినరీ అమరావతిని స్థాయిలో అత్యుత్తమ ప్రభుత్వం 10 నెలల పాలనలోనే ప్రతి రోజు ప్రజల్లో ఉంటున్న సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మొదలవలస రమేష్ జన్మదిన కావడంతో పలువురు అభినందనలు తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటన కోసం స్థల పరిశీలన

- బుడగట్ల పాలెం, జీరుపాలెం, కొవ్వాడ పరిశీలించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్
- పాల్గొన్న డీఎస్పీ, ఆర్డీవో మరియు కూటమి నాయకులు



రణస్థలం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్ :
ఈ నెల 26 న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్న మత్స్యకార భరోసా కార్యక్రమం కోసం ఎచ్చెర్ల నియోజకవర్గం పర్యటన కు వస్తున్నారు, ఆ కార్యక్రమాన్ని ఏర్పాటు కోసం మత్స్యకార గ్రామాలైన బుడగట్ల పాలెం ,జీరుపాలెం, కొవ్వాడ గ్రామాల్లో స్థల పరిశీలన కోసం ఈ రోజు ఆర్డీవో, డీఎస్పీ ఇతర అధికారులు, నాయకులతో కలిసి స్థల పరిశీలన కోసం పర్యటించారు.

### మూడవ బిడ్డ చేయూత హామీని ప్రారంభించిన ఎంపీ కలిశెట్టి



రణస్థలం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్: విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు , స్థానిక శాసన సభ్యులు నడికుడిటి ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఎచ్చెర్ల నియో జకవర్గం రణస్థలం మండలం లోని పాతర్లపల్లి గ్రామానికి చెం దిన పొన్నాడ వెంకటలక్ష్మికి మూడవ సంతానంగా ఆడబిడ్డకు జన్మనివ్వడంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రకటించిన విధంగా 50000 రూపాయలు ఆర్ధిక సాయంను శ్రీ నిఖిల నాయుడు కలిశెట్టి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చెక్కు ను పంపిణీ చేసి ఘనంగా ప్రారంభించారు లావేరు మండలం కొత్త కుంకం గ్రామనికి చెందిన కుప్పిలి నాగమణి కి మూడవ సంతానంగా మగ బిడ్డకు జన్మనివ్వటం తో ఆవు దూడను బిడ్డ పోషణ కొరకు శ్రీ నిఖిల నాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేసి ఘనంగా ప్రాంభించటం జరిగిందిరణస్థలం మండలం లోని కొవ్వాడ మత్స్యలేసం గ్రామానికి చెందిన మైలపల్లి శాంతమ్మ కి ఆవు దూడ కొరకు స్థానిక శాసన సభ్యులు నడికుడిటి ఈశ్వరరావు , విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఆర్ధికసాయంగా చెక్కును పంపిణీ చేయటం జరిగింది..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



రణస్థలం, ఏప్రిల్ 21, మేజర్ న్యూస్:ఫైర్ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం హాస్పిటల్ సిబ్బంది కి మరియు స్టూడెంట్స్ కి స్టేషన్ మరియు హాస్పిటల్ నందు ఫైర్ ఈక్విప్మెంట్ చూపించి వాటి గురించి తన స్థలం అగ్నిమాపక అధికారి పైల అశోక్ మరియు సిబ్బంది వివరించడం జరిగింది.

## ఉచిత వైద్య శిబిరంలో 315 మందికి తనిఖీలు



**మక్కువ, ఏప్రిల్ 20,మేజర్ న్యూస్ :** విజయనగరం శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 315 మంది రోగులకు చికిత్సలు నిర్వహించారు. ఈ మేరకు మక్కువలో నిర్వహించిన వైద్య శిబిరంలో 30 మంది రోగులను తనిఖీ చేశారు. శంబర శ్రీ రామ మందిరం వద్ద నిర్వహించిన వైద్య శిబిరం 130 మందిని తనిఖీ చేశారు. కవిరిపల్లిలో నిర్వహించిన వైద్య శిబిరంలో 90 మందిని తనిఖీలు నిర్వహించారు. కాశీ పట్టణంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 30 మంది రోగులను తనిఖీ చేశారు చేశారు. మార్కుండపుట్టిలో నిర్వహించిన వైద్య శిబిరంలో 30 రోగులను తనిఖీ చేశారు.విజయనగరానికి చెందిన శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో మక్కువ మండలంలో ఐదు గ్రామాల్లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన మొత్తం 135 మందికి తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వీరిలో 150 మందిని శస్త్రం చికిత్స లకు సిఫార్సు చేసినట్టు కంటి వైద్య నిపుణులు డాక్టర్ పి రాజేష్ కుమార్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఏ లహరి , డాక్టర్, పి రాజేష్ , డాక్టర్ , ఎం జ్యోత్స్న, డాక్టర్ ,కె పావని ,డాక్టర్ ఎన్ కీర్తి , డాక్టర్ , జి తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు





**బలిజిపేట, ఏప్రిల్ 20,మేజర్ న్యూస్ :**బలిజిపేట మండలంలో మండల కేంద్రంలో ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు జరిగాయి స్థానిక పార్టీ కార్యాలయంలో బోనాల పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బోనాల విజయచంద్ర ఆధ్వర్యంలో కేక్ ని కట్ చేసి స్వీట్లు పంచారు జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది మరియు చిలకలపల్లి లెప్రసీ హాస్పిటల్ లో పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు మరియు సుమారుగా 40 మంది వృద్ధులకు గొడుగులు పంపిణీ కూడా చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు వ్యక్తి కావున కావున అందరూ సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంకి వేణు నాయుడు మరియు బిసి సెల్ అధ్యక్షులు బూరాడ రవికుమార్ మరియు నియోజకవర్గ కార్యకర్తలు ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## డ్రంక్ & డ్రైవ్ నిర్వహించిన పోలీసులు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 20,మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లోని హాస్టల్ జంక్షన్ వద్ద ఎల్ కోట ఎస్ ఐ సి ఎచ్ నవీన్ పడాల్ ఆధ్వర్యములో ఆదివారం డ్రంక్& డ్రైవ్ నిర్వహించారు విశాఖ అరకు ప్రధాన రహదారి గుండా ప్రయాణించే పలు వాహనాలను ఆపి తనికీలు నిర్వహించడం తో పాటు వాహనం నడిపే వారిని బ్రీత్ అనలైజర్ పరికరం ద్వారా ఆల్కహాల్ టెస్ట్ నిర్వహించారు ఎస్ కోట మీదుగా వచ్చే వాహనాలను క్షున్నంగా తనిఖీ చేసారు గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నా నేపథ్యం లో ఈ తనికీలు నిర్వహించామని తాగి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సురక్షితంగా ప్రయాణం చేయాలనీ సూచించారు తాగి వాహనాలు నడిపినా గంజాయి అక్రమ రవాణాకు పాల్పడినా వాహన పేపర్లు లేకుండా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడిపినా మైనర్లకు వాహనాలు ఇచ్చినా రేష్ డ్రైవింగ్ చేసినా కేసులు తప్పవని ఎస్ ఐ హెచ్చరించారు ఈ తానికీలలో ఎచ్ సి పాపారావు హోమ్ గార్డ్ ప్రసాద్ పాల్గొన్నారు

# గిరిజన సలహా మండలిని ఏర్పాటు చేయాలి

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 20 (మేజర్ న్యూస్):** తక్షణమే రాష్ట్రంలో " గిరిజన సలహా మండలి "ని ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం కావస్తున్న గిరిజన సలహా మండలి ఏర్పాటు కాలేదని అన్నారు. ఒకవైపు ఐ టీ డి ఏ పాలక వర్గం సమావేశాలు జరపడం లేదు. మరో వైపు గిరిజన సలహా మండలి లేదు. పార్వతీపురం సీతంపేట లాంటి ఐ టీ డి ఏ లకు రెగ్యులర్ పి ఓ లు లేరు. ఇటువంటి సమయంలో గిరిజన ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలతో కూడిన కీలకమైన "గిరిజన సలహా మండలి "కూడా లేకపోవడం గిరిజనులను నిర్లక్ష్యం చేయడమే అని రంజిత్ కుమార్ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో జరిగిన గిరిజన సలహా మండలి సమావేశంలో రాష్ట్రంలో 554 గిరిజన గ్రామాలను "షెడ్యూల్డ్ "గ్రామాలుగా గుర్తించాలని తీర్మానం చేసారు. ఆ తీర్మానం నేటికీ అసెంబ్లీలో పెట్టి, కేంద్రానికి పంపలేదన్నారు. ఈ విషయం కొత్తగా ఏర్పాటు అయ్యే గిరిజన సలహా మండలి అయినా పూర్తి చేయాలి, అలాగే గిరిజన భూ రక్షణ చట్ట%శీ% 1/70 పై అసెంబ్లీ స్పీకర్ వ్యాఖ్యలు నేపథ్యంలో గిరిజన సలహా మండలి లో చట్టం పక్కాగా అమలు చేస్తామని తీర్మానం చేయాలన్నారు. అటవీ సంపద రక్షణ, జి ఓ నెంబర్ 3 స్థానాలో అదే తరహా మరో జి ఓ కోసం గిరిజన సలహా మండలి లో తీర్మానం చేసి అసెంబ్లీలో ఆమోదం తెలిపి కొత్తగా జి ఓ తెచ్చి, గిరిజన డి ఎస్సీ నిర్వహణ చేయటానికి చర్యలు తీసుకోవాలని రంజిత్ కుమార్ కోరారు. ఇలా గిరిజనులకు అవసరమైన అనేక విషయాలు గిరిజన సలహా మండలిలో గిరిజన ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు చేయొచ్చునీ, కానీ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సలహా మండలి ఏర్పాటు చేయడం లేదని రంజిత్ కుమార్ అన్నారు.

## వైఎంసీఏ ఆధ్వర్యంలో పిల్లలకు వేసవి శిక్షణా శిబిరం నిర్వహణ

**విశాఖపట్నం,ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** నగరంలోని బీచ్ రోడ్ కిర్లంపూడి లే అవుట్ వద్ద గల వైఎంసిఏలో ఈ నెల 26వ తేదీ శనివారం నుంచి మే నెల 30వ తేదీ శనివారం వరకు 5 సంవత్సరాల నుంచి 17 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రత్యేక వేసవి శిక్షణా శిబిరం నిర్వహిస్తామని సంస్థ గౌరవ కార్యదర్శి డాక్టర్ జి.స్టీవెన్ పీటర్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేసవి శిక్షణా శిబిరంలో పిల్లలకు అబాకస్, ఏరోబిక్స్, ఎయిర్ గన్ రైఫిల్ షూటింగ్, కాలిగ్రఫీ, చెస్, క్రికెట్, డ్యాన్స్, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్, జూడో, కరాటే, సంగీతం(గిటార్ అండ్ కీ బోర్డ్), స్కేటింగ్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, జూడో, సెల్ఫ్ డిఫెన్స్, యోగా తదితర అంశాలపై మంచి శిక్షణ అందిస్తా మన్నారు. దీనికి సంబంధించి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమైం దన్నారు. మరిన్ని వివరాల కోసం తమ కార్యాలయాన్ని కానీ లేదా 8297223480, 9908077979, 08912755826 అనే నెంబర్లలో కానీ సంప్రదించా లన్నారు.

## బాడాం అమ్మాయికి తెలంగాణ డీఎస్సీలో స్టేట్ ర్యాంకు

### మంత్రి చేతుల మీదుగా పాలకొల్లులో ఘనసన్మానం



**మెరకముడిదాం ఏప్రిల్ 20 మేజర్ న్యూస్:** మెరక ముడిదాం మండలం కొండలావేరు పంచాయితీ బాడాం కు చెందిన యువతి తెలంగాణ డీఎస్సీ ఫలితాల్లో రెండు కేటగిరీల్లో రెడ్డి.మహా లక్ష్మి మొదటి ర్యాంకు సాధించి సత్తా చాటింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాలకొల్లులో ఘనంగా సన్మానించారు.ఆంధ్రప్రదేశ్ కు చెందిన రెడ్డి. మహాలక్ష్మి తెలంగాణ డీఎస్సీలో సత్తా చాటినందుకు గాను ఈ ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అమ్మాయి తెలంగాణాలో డిఎస్సీ లో సత్తా చాటటం గర్వించదగ్గ విషయం అన్నారు. రెడ్డి . మహా లక్ష్మి ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఒక్కరూ త్వరలో జరిగే మెగా డిఎస్సీలో సత్తా చాటాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రెడ్డి. మహాలక్ష్మి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో పుట్టి ఎన్నో ఒడిదుడుగులు ఎదుర్కొని తెలంగాణ డీఎస్సీలో ఆంధ్ర విద్యార్థి నైనా సత్తా చాటినందుకుగాను ఎంతో ఆనందంగా ఉందని ఆమె తెలిపారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**నెల్లిమర్ల, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** సిఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థంలో శ్రీ రామస్వామి వారికి ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, టీడీపీ విశాఖ నార్త్ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్ తదితరులు 101 కొబ్బరికాయలు కొట్టారు. శివాలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి వారి ఆశీస్సులు చంద్రబాబుపై ఉండాలని, ఆయన రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలించాలని ప్రార్థించారు. అలాగే టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన జరిపించారు. కార్యక్రమంలో ట టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ, నాయకులు బొంత వెంకటరమణ, సారిపల్లి బాబూరావు, గురాన చక్రధర్, తాడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

## లచ్చయ్యపేట సర్పంచ్ హఠాన్మరణం



**సీతానగరం ఏప్రిల్ 20 .మేజర్ న్యూస్:** మండలంలోని లచ్చయ్యపేట గ్రామ సర్పంచ్ చింతాడ కృష్ణ 43 సంవత్సరాలు ఆదివారం సాయంత్రం హఠాన్మరణం చెందారు దీనిని గ్రామస్తులు దిగ్రాతికి గురయ్యారు ఆయన మృతి పట్ల పలువురు వైసీపీ నాయకులతో పాటు ఇతర నాయకులు గ్రామస్తులు సంతాపం తెలియజేశారు.

## లక్ష్మీపురంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**సీతానగరం ఏప్రిల్ 20. మేజర్ న్యూస్:** మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన దినోత్సవం టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ ని కట్ చేసి అందరికీ పంచిపెట్టి కేరింతలతో నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి అని పలువురు నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మజ్జి సాయి దత్తు మధ్య సత్యనారాయణ బోను శ్రీనివాసరావు మజ్జి ధనుంజయ చందక ఉమామహేశ్వరరావు పెరుమల ప్రియ అప్పీయ చొక్కల ఈశ్వరరావు పెరుమాళ్ గడ్డియ్య బొచ్చ అప్పలనాయుడు కే లక్ష్మణరావు తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాదా రతన్ మణి 12వ రోజు స్నేహ పుష్పాంజలి



**బొబ్బిలి, ఏప్రిల్ 20: మేజర్ న్యూస్:** విశ్వవిద్యాలయం నిర్వాహకులు దాదీ రతన్ మణి గారి 12వ రోజు స్నేహ పుష్పాంజలి కార్యక్రమము బొబ్బిలి బ్రాహ్మ కుమారీస్ ఆశ్రమంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొబ్బిలి మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. బొబ్బిలి ప్రజాపిత బ్రహ్మకుమారీస్ అడ్మినిస్ట్రేటర్ బికే రాజేశ్వరి సమక్షంలో స్నేహ పుష్పాంజలి నిర్వహించడం జరిగినది. వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన బ్రహ్మకుమారిస్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ మండల ప్రసిడెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ దాదీజీ ఈ సంస్థ కు అందించిన సేవలను అమోఘం, అనిర్వచనీయమైనవి కొనియాడారు. ఇక్కడ చాలా ప్రశాంతంగా ఉంది. రాజయోగ మెడిటేషన్ ద్వారా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది చాలా మంచిది ఇంకా ఈ సంస్థ సేవలను విస్తృతం చేయాలని ఆయన తెలియజేశారు. నేను కరోనా సమయంలో పరమాత్మ తండ్రి యొక్క సహకారం అనుభవం చేసుకున్నాను. అని సత్యనారాయణ తెలియజేశారు.

## ఘనంగా మజ్జి గౌరమ్మ అమ్మ వారి ఉత్సవాలు






**బొబ్బిలి ఏప్రిల్ 20 మేజర్ న్యూస్:** బొబ్బిలి నెయ్యిల వీధి,యాత వీధి సమూహం లో వెలసిన శ్రీ మజ్జిగరమ్మలి అమ్మవారి ఉత్సవాళ్లు ఆదివారం ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే రావు వెంకట శ్వేతచలపతి కుమార్ కృష్ణరావు (బేబినాయన) మజ్జిగరమ్మ తల్లిని దర్శించు కున్నారు. జనసేన నాయకులు పాలూరు బాబు, గెంబలి శ్రీనివాసరావు పెద్దలు అందరు అమ్మవారి ని దర్శించుకున్నారు.

## డైట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 20 మేజర్ న్యూస్:** పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో ఉన్న గిరిజన సంక్షేమ వసతి గృహాలకు మెస్ బిల్లులు బిల్లులను విడుదల చేయాలని గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్ల సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు విలేకరులతో ఆదివారం ఆయన మాట్లాడుతూ, ఆర్థిక శాఖ నిధులను ముగిసింది కానీ, ఇంతవరకు వసతి గృహాలకు మూడు నెలలుగా బకాయిలను ప్రభుత్వం విడుదల చేయలేదు అన్నారు. దీనితో వసతి గృహాల్లో సిబ్బంది, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు స్పందించి వెంటనే వసతి గృహాలకు పెండింగులో ఉన్న డైట్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు.

## మోసూరు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు



**పాచిపెంట, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** మండలంలో గల మోసూరు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై కే వెంకట సురేష్ పత్రికా ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై కే వెంకట సురేష్ మాట్లాడుతూ మోసూరు గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో మరియు కొంతమంది దాతలు సహకారంతో 20 సీసీ కెమెరాలు పలుచోట్ల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మధ్యకాలంలో తరచూ మోసూరు గ్రామంలో జరుగుతున్నటువంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తడంతో సీసీ కెమెరాలను ఏర్పాటు జరిగిందని తెలిపారు. అదేవిధంగా పాచిపెంట మండల పరిధిలో నేరాలు జరుగుటకు అవకాశం ఉండే ప్రాంతాలలో, ప్రత్యేక కూడళ్ళ వద్ద, అదేవిధంగా పోలీసుల నిఘా అవసరమైనటువంటి ప్రదేశాల్లో, దొంగతనాలు నివారించడానికి, ఆకతాయిలు చేసే అల్లర్లను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు ఈ కెమెరాలు ఉపయోగపడతాయి అని ఎస్సై అన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఘనంగా నిర్వహించా రు. ఈమేరకు మండల పరిధిలోని చిలకాం గ్రామంలో నాగూరు ఎంపిటిసి సభ్యులు, అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ(సత్తిబాబు) ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిటిసి సభ్యులు సత్తిబాబు కేక్ కట్ చేశారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు సత్తిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో జీవించాలని, అదే విధంగా ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో చేసుకోవాలని కోరారు. సంక్షేమ పథకాలు అందిం చిన ఘనత ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడుకే దక్కుతుందన్నా రు. మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరీ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్య మని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## పాలకొండలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**పాలకొండ, ఏప్రిల్ 20 మేజర్ న్యూస్:** పాలకొండ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పడాల భూదేవి ఆధ్వర్యంలో మన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం భూదేవి గారు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదినం జరుపుకున్నారు, మాజీ టౌన్ అధ్యక్షులు సింహాద్రి ,కొత్తకోట వేనమ్మ, వై.శ్రీనివాసరావు,కుంపి తదితరులు తీసుకువచ్చిన నూతన వస్త్రాలను పేద మహిళలకు వృద్ధులకు ఇంచార్జ్ భూదేవి చేతుల మీదుగా పంపిణీ చేశారు. సమావేశం లో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఖండాపు వెంకటరమణ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన ,క్రమశిక్షణ కలిగిన నాయకుడు మన చంద్రన్న అని,ఆయన ఆయురారోగ్యముతో రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలని,ఆయన నాయకత్వాన్ని అందరూ బలపరచి రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి సహకరించాలని కోరారు, అరకు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు సుమంత్ నాయుడు మాట్లాడుతూ చంద్రన్న నాయకత్వం లో పనిచేయటం అదృష్టం అని అన్నారు,మాజీ టౌన్ అధ్యక్షులు గుమ్మిడి సింహాద్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర నిర్మాత మన చంద్రన్న గారు ఇలాంటి మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ,ముఖ్యమంత్రి గా ఆయన నాయకత్వాన్ని బలపరచి సంక్షేమ పథకాలు పేదలకు చేరే విధంగా పనిచేస్తామని అన్నారు. అనంతరం స్థానిక ఆలయాల్లో పూజలు నిర్వహించారు. 17 వ వార్డ్ కౌన్సెలర్ ఆకుల మల్లీశ్వరి, ఎఎంసీ వైస్ చైర్మన్ ముంజేటి త్రినాథరావు ,డైరెక్టర్స్ వేనమ్మ, రత్నకుమారి, గజలక్ష్మి, మూర మోహనరావు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, జయలక్ష్మి,మాజీ జడ్పీటీసీ పాలక రాజబాబు,మాజీ ఎంపీపీ సవర కుంపి,పైడిరాజు, సర్పంచ్ లు అల్లు బుల్లిబాబు, చొంగ శివనంద,కర్నెన గణేష్, మజ్జి జయశంకర్, వీరఘట్టం టీడీపీ సీనియర్ నాయకులు సాసుబిల్లి బుజ్జిబాబు,పక్కి రవి కుమార్,గేదెల. గజేంద్రనాయుడు,లాస గణపతిరావు,బొత్స దుర్గారావు మాజీ మండల కన్వీనర్,పిన్నింటి వెంకటరమణ,.మారుపల్లి,మొఖలింగం,సాధు నారాయణరావు, గుడివాడ మహేష్ మాజీ తెలుగుయువత,ధనుంజయ ,కోట విస్సు,రాజేష్ నాయకులు,అభిమానులు కార్యకర్తలు పాల్గొని అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరిపారు.

## నవధాన్యాలు నేలకు రక్షణ కవచం



**పాచిపెంట, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ :** ఏప్రిల్, మే నెలలో ఎండ వేడిమి తీవ్రంగా ఉండడం వలన నేలలో ఉన్న పోషకాలు వేడికి గాలికి ఆవిరి అయిపోవడమే కాకుండా సారవంతమైన మట్టి కూడా కొట్టుకుని పోతుందని వ్యవసాయ అధికారి తిరుపతిరావు అన్నారు. పాంచాలి గ్రామంలో రైతు నారాయణరావు పొలంలో నవధాన్యాలను చల్లిస్తూ నవధాన్యాల సాగు నేలకు రక్షణ కవచం అని రైతులు తప్పనిసరిగా నవధాన్యాలు వేసుకుని కలియ దున్నుకుంటే నేల సారవంతం అవ్వడమే కాకుండా సారవంతమైన మట్టి కొట్టుకుని పోకుండా రక్షణ కవచంగా పనిచేస్తుందని తెలిపారు. 500 రూపాయలు ఖర్చు కోసం చూడకుండా తప్పనిసరిగా నవధాన్యాలను చల్లు కోవాలని దీని వలన ప్రత్యక్షంగా పరోక్షంగా అనేక లాభాలు ఉన్నాయని అన్నారు. అడపా దడపా కురిసిన వర్షాలు వలన చేరిన నీటిని ఎక్కువ కాలం నిలువ చేయడం వలన భూమి వేడెక్కకుండా ఉండి భూమిలో అనేక జాతుల ఉపయోగపడే సూక్ష్మ జీవులు వృద్ధి చెంది సేంద్రియ కర్బన శాతాన్ని పెంచుతాయని తెలిపారు. సేంద్రియ కర్బనాన్ని భూమిలో ఒక్క శాతానికి తీసుకు రాగలిగితే ఎలాంటి ఎరువులు వాడకుండానే పంటలు పండించవచ్చని తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి సేద్య యల్ వన్ తిరుపతి నాయుడు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 20 మేజర్ న్యూస్:** కురుపాం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఎల్విన్ పేట కూడలిలో ఉన్న అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం స్థానిక ఆసుపత్రి సమీపంలో ఉన్న వినాయకుని గుడిలో బాబు పేరున అర్చన చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని ఎమ్మెల్యే మనస్ఫూర్తిగా కోరారు. క్యాంప్ కార్యాలయంలో కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. మహిళలకు చీరలు, యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. అలాగే భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, తెదేపా నాయకులు పల్లా రాంబాబు, జనసేన సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, ఏఎంసీ చైర్పర్సన్ కడ్రక కళావతి, అరకు పార్లమెంటు అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, నాయకులు దేవకోటి వెంకట నాయుడు, నందివాడ కృష్ణబాబు, వెంపటాపు భారతమ్మ, అడ్డాకుల నరేష్, నిమ్మక సింహాచలం, శ్రీనివాసరావు, సుబ్బలక్ష్మి రంజిత్ కుమార్ నాయకో, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన అంబులెన్స్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 20 మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండలంలో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబులెన్స్ సర్వీస్ ను ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆదివారం కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ, ఈ అంబులెన్స్ సర్వీస్ ను మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం హాస్పిటల్ లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్రావు, జనసేన సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, నాయకులు డొంకాడ రామకృష్ణ, నిమ్మక సింహాచలం, కూటమి నాయకులు, వైద్యులు రవికుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోగులకు పళ్ళు పంపిణీ



**వీరఘట్టం, ఏప్రిల్ 20 మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా రోగులకు పళ్ళు పంపిణీ చేశారు ఈ సందర్భంగా తోటపల్లి ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగారావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు మరింత ఆయుష్ ను పెంచి రాష్ట్రానికి మంచి చేయాలన్నారు ఈయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్ మండల తెలుగు యువత నాయకులు మాచర్ల అనిల్, రమణ తదితరులు ఉన్నారు.

## వీరేష్ చంద్ర దేవ్ ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 20 మేజర్ న్యూస్:** కురుపాం మండలం టీడీపీ కార్యాలయం వద్ద మండల కన్వీనర్ కొండయ్య ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి 75వ సంవత్సర జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ కేక్ కట్ చేసి ఆసుపత్రిలో రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## 23న సాలూరులో జాబ్ మేళా



**పార్వతీపురం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ :** సాలూరు శ్రీ సత్యసాయి డిగ్రీ కళాశాలలో ఈ నెల 23న ఉదయం 9.00గం.లకు జాబ్ మేళా జరగనుందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. నిరుద్యోగ యువత జాబ్ మేళాలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, ఏదైనా డీగ్రీ చదువుకొని 18 నిండి 28 ఏళ్లు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాకు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఏప్రిల్ 23వ తేదీ అనగా బుధవారము ఉదయం 9. 00 గం.ల నుంచి శ్రీ సత్యసాయి డిగ్రీ కళాశాల, సాలూరులో జరిగే జాబ్ మేళాకు హాజరుకావచ్చని చెప్పారు. ఈ జాబ్ మేళాలో 11 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలోకి ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు తమ వివరాలను వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబరుతో పాటు బయో డేటా, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరు కావాలని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు 94947 77553, 73825 59022 మొబైల్ నెంబర్లను సంప్రదించవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.




# రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

## ఎమ్మెల్యే విజయచంద్ర



**పార్వతీపురం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా రెండో స్థానంలో నిలబెట్టిన ఏకైక ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబు నాయుడు అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 జన్మదిన వేడుకలను వైకెఎం కాలనీలో గల టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాత సర్వమత పెద్దలతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం కేక్ కట్ చేసి కూటమి నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ రాష్ట్రం అనతి కాలంలోనే అభివృద్ధిలో రెండవ స్థానానికి చేరుకుందంటే అది కేవలం మన లెజెండ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వల్లేనని అన్నారు. ఈ పది నెలల్లో రాష్ట్ర అభివృద్ధి కోసం ఏడు లక్షల 80 వేల కోట్లు తీసుకొచ్చి పెట్టుబడులు పెట్టారన్నారు. 75 ఏళ్ల వయసులో కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరగని కృషి చేయడం, రాష్ట్రాన్ని మొదటి స్థానానికి తీసుకొచ్చేందుకు కృషి చేయడాన్ని మేమంతా గర్వంగా చెప్పుకుంటున్నామని, అటువంటి లెజెండ్ ముఖ్యమంత్రి హయాంలో మేమంతా పనిచేయడం పూర్వజన్మ సుకృతమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల కోసం రోజుకి 18 గంటలు పని చేయడం గర్వకారణంగా ఉందన్నారు. ఆయన మరో 20 ఏళ్ల పాటు ఆయురారోగ్యాలతో రాజకీయాల్లో ఉంటారని, ఆయన అడుగుజాడల్లో మేమంతా నడుచుకొని మేమంతా అభివృద్ధి చేస్తామని, ఆయనకు ఆ భగవంతుడు మరి ఎంతో ఆయురారోగ్యాలు ఇవ్వాలని వేడుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు గారికి నియోజకవర్గంలో గల టిడిపి నాయకులు కార్యకర్తలు , కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పాత బస్టాండ్ లో కూటమి నాయకులు నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అలాగే పార్వతిపురం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ(జయబాబు), టీడీపీ పార్వతీపురం పట్టణ కార్యదర్శి మజ్జి వెంకటేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ఐ టి డి పి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కోరాడ నారాయణరావు, టిడిపి సీనియర్ నాయకులు బోను దేవిచంద్రమౌళి, రౌతు వేణుగోపాలనాయుడు, పార్వతిపురం నియోజవర్గములో గల బలిజిపేట సీతానగరం పార్వతీపురం మండలాల టిడిపి అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు



**పాలకొండ, ఏప్రిల్ 20 మేజర్ న్యూస్:** పాలకొండ నియోజకవర్గంలో ఘనంగా టిడిపి అధినేత, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాలకొండ పట్టణ తెలుగుదేశం శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పాల్గొన్నారు.ఉత్తరాంధ్ర ఇలవేల్పు కోటదుర్గమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే జయకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చంద్రబాబు కి ఆయురారోగ్యాలు ప్రసాదించమని అమ్మవారిని కోరుకున్నారు..పట్టణ అధ్యక్షుడు గంటా సంతోష్ ఆధ్వర్యంలో భారీ కేక్ ను కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు,మహిళలకు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పంచి పెట్టారు. ఈ సందర్భంగా పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ పాలకొండ నియోజకవర్గం వ్యాప్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు. పాలకొండ నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా చూస్తూ ఎమ్మెల్యేగా నేను ఏ అభివృద్ధి కార్యక్రమం గూర్చి అడిగినా లేదు అనకుండా అనుమతులను మంజూరు చేస్తున్నారని కొనియాడారు. పూర్తిగా గిరిజనులు అధికంగా నివసించే నియోజకవర్గం పైన గౌరవ ముఖ్యమంత్రి కి, ఉపముఖ్యమంత్రి కి ఉన్నటువంటి ప్రేమ అటువంటిదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘంగా 40 ఏళ్లకు పైగా రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఇబ్బందులు, రాష్ట్ర ప్రజల కోసం ,వారి అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే మహోన్నత వ్యక్తి మన నారా చంద్రబాబునాయుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జయకృష్ణతో పాటు పట్టణ అధ్యక్షుడు గంటసంతోష్, కర్నేన అప్పలనాయుడు, తేజోవతి, జాడ శ్రీధర్, శిల్లా గుప్త, బోగాది వెంకటరమణ మరియు పెద్ద ఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

### - టిడిపినేత డా.కంచర్ల, మిఠాయిలు, పళ్లరసం పంపిణీ

ఆరిలోవ, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకులు ఆదివారం ఆరిలోవ ఉపకార ట్రస్ట్ కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, నిరుపేదల మధ్య ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(కెడబ్ల్యూజె డబ్ల్యూఏ) జాతీయ అధ్యక్షులు, ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత, విశాఖ విద్యాదాత, సీనియర్ టిడిపి నాయకులు డా.కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, పరిపాలనా ధక్షుడు నారాచంద్రబాబునాయుడుని.. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నఆంధ్రప్రదేశ్ శుభిక్షంగా పేదలకు సంపూర్ణ సంక్షేమం అందుతున్న రాష్ట్రంగా పేరుపొందిందన్నారు. చంద్రబాబుకి ఆ షిర్డీ సాయినాధుడు ఆయురారోగ్యాలు ఇచ్చి ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించేలా దీవించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. విజన్ ఉన్న నాయకుడి పరిపాలన దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా నిలబెట్టే స్థాయికి చేరుకుంటుందని కొనియాడారు. రాష్ట్రాన్ని పరిపాలంచే నాయకుడు ముందుచూపు, సమయస్ఫూర్తి ప్రజల సంక్షేమానికే ఉపయోగ పడుతందనడానికి సీఎం చంద్రబాబు సుపరిపాలన ఒక నిదర్శనంగా చెప్పుకొచ్చారు. ప్రతీ ఏటా మాదిరిగా గానే ఈ ఏడాది కూడా ఆయన పుట్టిన రోజు భారీ కేక్ ను కట్ చేయడంతోపాటు, నిరుపేదేలకు ద్రాక్షరసం, మిఠాయిలు పంపిణీ చేసి తూర్పునియోజకవర్గంలో వేడుకలు జరుపుకోవడం



ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఏటా నిర్వహించినట్టుగా ఈ ఏడాది చేపట్టిన జన్మదినోత్సవ కేక్ కటింగ్ లో 75 కేజీల కేక్ నికట్ చేశామని.. ప్రతీ ఏడాదికి ఒక కేజీ చొప్పున పెంచుకుంటూ వస్తున్నామన్నారు. అంతకు ముందు ఆరిలోవ ఆలయాల్లో చంద్రబాబుపేరులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హేపీ బర్త్ డే టూ యూ సీఎం చంద్రబాబు సర్ అంటూ కార్యకర్తలు, నాయకులు చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు నాగు, అరుణ, సుధీర్, ఆరిలోవ ప్రాంత టిడిపి నాయకులు, పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి: ప్రాణదాతలు కండి.



అరకులోయ,ఏప్రిల్ 20,మేజర్ న్యూస్:రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని వైద్యాధికారిణి సాయి ప్రణతి అన్నారు. మండల కేంద్రం అరకులోయకు సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న కురిడి గ్రామంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న వైద్యాధికారిణి కొద్దిసేపు విలేకరులతో మాట్లాడారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులకు రక్తాన్ని దానం చేసి ప్రాణాన్ని కాపాడడం మానవత్వమనిపిస్తుందని ఆమె చెప్పారు.సమాజంలో చోటు చేసుకుంటున్న అనేక రకాల సంఘటనల నేపథ్యంలో రక్తం అవసరం తప్పనిసరి అవుతుందని ఆమె అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం రక్తానికి ఉన్న విలువను దృష్టిలో పెట్టుకొని యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతంలో నిర్వహించే రక్తదాన శిబిరంలో యువత తప్పనిసరిగా రక్తదానం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ రక్తదానం చేసే అంశాన్ని అలవర్చుకోవాలని డాక్టర్ సాయి ప్రణతి కోరారు.

### కళాశాల రోడ్డు విస్తరణతో

## మార్కెట్ కు మహర్దశ...!

### ఎమ్మెల్యే హామీ ఇచ్చారు వర్తక సంఘ ప్రతినిధులు.



నరసన్నపేట ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలోని మార్కెట్ వర్తక సంఘ ప్రతినిధులు వ్యాపారులు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని కత్తిరివానిపేట క్యాంపు కార్యాలయంలో శనివారం రాత్రి కలిసి మార్కెట్ స్థితిగతులపై వినతి పత్రం అందించారు. సమస్యను వర్తక వాణిజ్య సంఘాలు ప్రతినిధులు వ్యాపారుల నుండి సావధానంగా విన్న ఎమ్మెల్యే రమణమూర్తి. సహృదయంతో స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగినది మార్కెట్ కి పూర్వ వైభవం తెచ్చేందుకు తన వంతు సహకారం అందిస్తానని, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి మార్కెట్ రూపురేఖలు మార్చేందుకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో వర్తక వాణిజ్య సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ పునర్వ్యవస్థీకరించి, వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించి, బజార్ ప్రాంత రోడ్డు విస్తరణతో పాటు, కళాశాల రహదారి విస్తరణ చేపట్టి, మార్కెట్ పరిస రాల లో అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు కళాశాల రహదారి లోని ఇరువైపులా ఉన్న షాపులను అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయంతో పునర్నిర్మాణం చేసి ఇచ్చేందుకు, రాజుల చెరువు అభివృద్ధికి ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు నరసన్నపేట కళింగ వైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి, జామి వెంకట్రావు అన్నారు. ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన వారిలో నరసన్నపేట పట్టణ వర్తక వాణిజ్య సంఘ ప్రతినిధులు, బంగారు వర్తక సంఘ ప్రతినిధులు, మార్కెట్ షాప్ యజమానులు, కళింగ వైశ్య సంఘ ప్రతినిధులు ఉన్నారు.

### ఉత్సాహంగా ఏ ఎస్ ఆర్

## పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం



అరకులోయ,ఏప్రిల్ 20,మేజర్ న్యూస్:అరకులోయ అల్లూరి సీతారామరాజు రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం, స్నాతకోత్సవం వేడుకలు ఆదివారం ఉత్సాహంగా జరిగాయి. ప్రముఖ వ్యక్తులు, గిరిజన నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో స్నాతకోత్సవం, వార్షికోత్సవ వేడుకలను పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. 40వ అల్లూరి సీతారామరాజు రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ స్నాతకోత్సవం,వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిటైర్డ్ సిబిఐ జాయింట్ డైరెక్టర్,అగ్రికల్చరెస్ట్,సోషల్ వర్కర్ వి.వి.లక్ష్మీనారాయణ విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి తనదైన శైలిలో ప్రసంగించారు.పట్టుదల క్రమశిక్షణతో విద్యార్థులు విద్యాభ్యాసం చేయాలని ఆయన సూచించారు.దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన స్వాతంత్ర సమరయోధులు, మేధావులను దృష్టిలో పెట్టుకుని ఉన్నత విద్యాభ్యాసం చేసి తల్లిదండ్రుల లక్ష్యాలను నెరవేర్చాలని ఆయన చెప్పారు.గిరిజన ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు పేరిట రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ ను స్థాపించి గిరిజనులకు విద్యాబుద్ధులు నేర్పిస్తుండడం అభినందించదగ్గ విషయమని పేర్కొంటూ ఏ ఎస్ ఆర్ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ నిర్వాహకుల సేవలను రిటైర్డ్ సిబిఐ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ కొనియాడారు.స్నాతకోత్సవం. వార్షికోత్సవ సభలో పలువురు ప్రముఖులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పలు ఆట,పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ,విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.వార్షికోత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ మెంబర్ బి.ఎస్.ఎస్.ఎన్.రాజు,మిమ్స్ అకాడమీక డైరెక్టర్ డాక్టర్ టి. వేణుగోపాలరావు, ఏ ఎస్ ఆర్ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్ సొసైటీ సెక్రటరీ బి.రామకృష్ణ రాజు,కోశాధికారి బి.వి.ఏ. ఆర్,రాజు, పలు శాఖల ప్రభుత్వాధికారులు,పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్,బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 13 వ వార్డు లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



ఆరిలోవ, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ జీవీఎంసీ,13వ వార్డు లో నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ అధ్యక్షులు పాత్రకొండ ధర్మారావు కేక్ కట్ చేసి ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయు ఆరోగ్యాలతో ఆ సాయినాధానీ ఆశీస్సులు ఎల్లవేళ్ల ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కొనియాడరు, ఈ కార్యక్రమం లో 13వవార్డు టీడీపీ క్లస్టర్ ఇంచార్జి తురకపూడి బాలస్వామి , సీనియర్ నాయకులు సోనాపురం సుధాకర్ , ఉపాధ్యక్షులు ఓశెట్టి గురుమూర్తి , యూనిట్ ఇంచార్జి కరణం సంజీవిరావు,బూత్ కన్వీనర్స్ పొంగా రాధమ్మ ,ఓశెట్టి పైడిరాజు, మంగరాజు గణపతిరావు , నెల్లి అప్పారావు, మాధబత్తుల శ్రీనివాసరావు,కిల్లంశెట్టి శ్రీనివాస్ ,టంకాల కేశవరావు, చింతలపూడి నాగేశ్వరావు, తురకపూడి మోహనకృష్ణ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



మెలియాపుట్టి. ఏప్రిల్ 20. మేజర్ న్యూస్....

ద్విచక్ర వాహనం, ఆటో ఢీకొన్న సంఘటనలో పడాల విజయ్ కుమార్ అనే విద్యార్థి తో పాటు మరో వ్యక్తి గాయాల పాలయ్యారు. సంఘటన చూసిన పలువురు తెలిపిన వివరాలు మేరకు.. మెలియాపుట్టి మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన విజయకుమార్ పెద్దమడిలో ఇంటర్ ఫర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం వ్యక్తిగత పని నిమిత్తం తన మామ అయిన శ్రీనుతో ద్విచక్ర వాహనంపై మెలియాపుట్టి వచ్చి, తిరుగు ప్రయాణంలో మెలియాపుట్టి ఏకలవ్య పాఠశాల సమీపంలో మర్రిపాడు నుంచి మెలియాపుట్టి వస్తున్న ఓ ఆటోకు బలంగా ఢీకొన్నాడు. ద్విచక్ర వాహనం నడుపుతున్న శ్రీనుకి స్వల్ప గాయాలు కాగా విజయకుమార్ కాలు విరిగిపోవడంతో 108 వాహనంలో టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్య సేవలు కొరకు శ్రీకాకుళం రిమ్స్ కి తరలించినట్లు తెలిపారు. అయితే దీనిపై మెలియాపుట్టి పోలీస్ స్టేషన్లో ఎటువంటి కేసు నమోదు కాలేదని ఎస్ఐ. రమేష్ బాబు తెలిపారు.

## నూకాంబిక మమవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు



అనకాపల్లి, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర ఇలి వేల్పు అనకాపల్లిలో గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మ వారి దేవస్థానంలో కొత్త అమా వాస్య, రాష్ట్ర జాతర మహోత్స వాల్లో భాగంగా నాలుగవ ఆదివారం అధిక సంఖ్యలు భక్తులు అమ్మవారిని దర్శించి, మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్లోఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సూరేసతీష్, దాడి రవి కుమార్,పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి,ఎర్రవరపు లక్ష్మి, కోటమి నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 25న చౌర్య పాఠం

**- దొంగతనం,హాస్యం కథాంశంతో ప్రేక్షకుల ముందుకు**



విశాఖపట్నం: దొంగతనం చేయడం వల్ల ఎదురయ్యే పరిణామాలను హాస్యభరితంగా వివరించే క్రమంలో నిర్మించిన చిత్రం "చౌర్య పాఠం" అని చిత్ర దర్శకుడు నిఖిల్ గొల్లమారి అన్నారు. చౌర్య పాఠం చిత్రం ఈనెల 25న థియేటర్లలో విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలోనే సీనియర్ నటుడు రాజీవ్ కనకాల, హీరో హీరోయిన్లతో పాటు చిత్ర యూనిట్ నగరంలోని ఒక గెస్ట్ హౌస్ లో ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ.. తమ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందన్నారు. చిత్ర నిర్మాత త్రినాథరావు నక్కిన మాట్లాడుతూ.. తాను గతంలో ధమాకా చిత్రానికి, ఇతర చిత్రాలకు దర్శకుడుగా పనిచేశానని తెలిపారు. అయితే ఈసారి దర్శక బాధ్యతలను నిఖిల్ కు అప్పగించి తాను నిర్మాతగా తొలిసారి వ్యవహరిస్తున్నానని తెలిపారు. తాము ముందు చిత్రానికి టైటిల్ ఏది నిర్ణయించకోలేదని చిత్ర నిర్మాణం దాదాపుగా పూర్తయిన తర్వాత దర్శకుడు నిఖిల్ సూచనతో "చౌర్య పాఠం" పేరును ఖరారు చేశామన్నారు. అంతకుముందు హీరో ఇంద్ర రామ్ మాట్లాడుతూ.. టన్నెల్ ( సొరంగం ) లో దొంగతనం ఎపిసోడ్ తో వినూత్నంగా , హాస్య భరితంగా చిత్రం రూపొందించామన్నారు. హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ చిత్రంలో బ్యాంకు ఉద్యోగిగా పనిచేసే తాను దొంగల ముఠాలో అనుకోకుండా చేరిన సభ్యురాలి పాత్ర ఎంతో వైవిధ్యంగా ఉంటుందన్నారు. తనకు ముందు తెలుగు సరిగ్గా వచ్చేది కాదని అయితే చిత్ర నిర్మాణం పూర్తి అయ్యేసరికి పూర్తిస్థాయిలో తెలుగు భాషలో మాట్లాడగలుగుతున్నానని తెలిపారు. ఈనెల 25న ప్రేక్షకుల ముందుకు రానున్న తమ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. రాప్ సింగర్ రోల్ రిడా మాట్లాడుతూ.. తాను ఇప్పటివరకు అనేక చిత్రాలలో పాటలు పాడానని, చౌర్య పాఠం చిత్రంలో హుషారుగా సాగే పాట ఇప్పటికే మంచి ప్రాచుర్యం పొందిందన్నారు గ్రామ పెద్ద పాత్రలో రాజీవ్ కనకాల చౌర్య పాఠం చిత్రంలో గ్రామ పెద్ద పాత్ర పోషించిన రాజీవ్ కనకాల మాట్లాడుతూ తనకు విశాఖ తో ఎంతో అనుబంధం ఉందన్నారు. విశాఖ ఎక్స్ ప్రెస్ తో పాటు పలు చిత్రాలలో హీరోగా విలన్ గా, వివిధ రకాల పాత్రలతో ప్రేక్షకులకు ఎంతో చేరువయ్యానని తెలిపారు. చౌర్య పాఠం చిత్రంలో తన పాత్ర గతంలోని పాత్రల కంటే విభిన్నంగా ఉంటుందన్నారు. తనకు మంచి అవకాశం కల్పించిన చిత్ర నిర్మాత త్రినాథ రావుకు, దర్శకుడు నిఖిల్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.




# 9 వ వార్డు లో చీరల పంపిణీ

**- టిడిపి ఇంచార్జ్ బుడుమూరి**



ఆరిలోవ, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవ వేడుకలు జీవీఎంసీ 9వ, వార్డు సింహగికోలని నాలుగు కోళాయిల వద్ద కేకు కటింగ్ చేసి మిటాయిలుపంచి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య తిదిగా 9వ వార్డు ఇంచార్జి విశాఖ పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరిగోవింద్ పాల్గొన్నారు. అనంతరం ఆయన సొంత నిధులతో నిరుపేద వృద్దులకు చీరలు, చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు ఆయన చేతులు మీదుగా పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో ప్రదానకార్యదర్శి గెద్దవలస వెంకటరావు, ఐ టి పి అధ్యక్షు లుబాదరుబాలరాజు,మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, నల్లా ఈశ్వరరావు నల్లాపెద్ద, అనుగుపల్లి ఈశ్వరరావు, బటానరాంబాబు, అనగు పల్లి శంకర్, నారాయణమ్మ, , చాగంటిలక్ష్మి, ఈగలకొండలరావు, అనంతు, బోర రాజు, రాయి అప్పాజి, సియ్యాద్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తొలిసారి కూటమి మేయర్ పాలన



అక్కయ్యపాలెం ఏప్రిల్ 20 మేజర్ న్యూస్:25 లక్షల మంది విశాఖ ప్రజల కోరిక నెరవేరింది విజన్ యున్న నేత టిడిపి అధినేత చంద్రబాబు పుట్టినరోజుకు...విశాఖ వాసులు విశాఖపట్నం అంతా కలిసి చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారు...జీవీఎంసీ లో తొలిసారి కూటమి మేయర్ పాలన కావాలని కోరుకున్నారుప్రజాస్వామ్యుతంగా చట్టబద్దంగా రాజ్యాంగబద్దంగా కూటమి విజయం సాధించిందిఆంధ్రప్రదేశ్లోని ఐదు కోట్ల మంది ప్రజల సైతం సంబరాలు జరుపుకున్నారుజగన్ అరాచక పాలన పోయి తొమ్మిది నెలల అయిన తర్వాత సరికొత్త అభివృద్ధి జీవీఎంసీలో రావడానికి పురుడుపోసుకుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గులువింద గింజకి నల్ల మచ్చ గురించి తెలియదు అన్నట్లు వైసీపీ నాయకులు ఇప్పుడు ప్రజాస్వామ్యం దారుణం లాంటి మాటలు మాట్లాడుతున్నారు 2019లో...వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జనసేన పార్టీ నుంచి గెలిచిన ఒకే ఒక్క ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ వైసీపీలోకి తీసుకెళ్ళినప్పుడు ఆప్రజాస్వామ్యం కాదా23 మంది టిడిపి శాసనసభ్యులు ఉంటే వారిని వైసీపీ లోకి లక్కోవడం అప్రజాస్వామికం కాదాఇక జీవీఎంసీ విషయానికి వద్దాం...జీవీఎంసీ ఎన్నికల సమయంలో నామినేషన్ వేయకుండా బెదిరించినటువంటి సందర్భం అప్రజాస్వామికం కాదా...లిమా శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబును ఇబ్బందులు పెట్టి స్థలాన్ని అమ్మేలా చేశారు...అది ఆప్రజాస్వామ్యం కాదాజీవీఎంసీ ఎన్నికలో పార్టీ మారలేదని మా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ పార్టీ మారలేదని గాజువాక సెంటర్లో అడ్డంగా భవనం కూల్చేసారా...అది అప్రజా స్వామికం కాదా?లిప్రస్తుతం దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ను ఇదే జీవీఎంసీ కార్యాలయం ఎదుట బాధ పెట్టిన ఘటన మర్చిపోయారా...లిజీవీఎంసీ ఉప ఎన్నికల్లో ఇండిపెండెంట్గా పోటీ చేసిన బిపిన్ జైన్ కు ముందు బీరువా గుర్తు ఇచి...సాయంత్రం నాలుగు తర్వాత గుర్తు మార్చి వైసిపి కి పోటీ చేస్తున్న కార్పొరేటర్ అని చెప్పారు అది ఆప్రజాస్వామ్యం కాదా...లివైసీపీలోకి వస్తే అభివృద్ధి కనిపిస్తుందా అన్నారు.... ఇప్పుడు మా పార్టీ లోకి వచ్చిన కార్పొరేటర్ కూడా కూటమిలో అభివృద్ధి కనిపించిందినిన్న ప్రెస్ మీట్ పెట్టిన అమర్నాథ్ కు టిడిపి నుంచి వైసీపీలోకి వెళ్లలేదాఇప్పుడు పార్టీ మారిన వాళ్ల మీద నోటికి వచ్చినందుకు మాట్లాడుతున్నారుబొత్స సత్యనారాయణ మీడియా ముందే స్పష్టంగా ఒప్పుకున్నారుమేయర్ గా హరి వెంకట కుమారి చేత సెలవు పెట్టించి జియ్యని శ్రీధర్,కట్టమూరు సతీష్ లకు మేయర్ గౌన్ వేస్తానని...అలాంటప్పుడు వైసిపి పక్షంఎన్నో అవినీతి పనులు చేశారుకూటమి పాలన వచ్చింది జీవీఎంసీ అభివృధి పథం లో నడుస్తుందిపల్లా శ్రీనివాసరావు, టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కామెంట్స్అసలు రౌడీ రాజకీయాలు మొదలు పెట్టింది వైసీపీ ఎకౌంతాల సుధ తల్లి మరణిస్తే మేము పోటీకి పెట్టలేదజీవీఎంసీ ఎన్నికల్లో కనీసం నామినేషన్ష వేయకుండా భయపెట్టారగంధం శ్రీనివాసరావు, టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కామెంట్భూపతిరాజు సుజాత అనే కార్పొరేటర్ కూటమి లోకి వస్తాను అని వచ్చి సమావేశం ముందు రోజు ఏబై లక్షలు ఆశ చూపి వైసీపీ ప్రలోభ పెట్టింభూపతి రాజు సుజాత తన భర్త మీద కేసు కొట్టిలేయని అప్పుడే మద్దతు ఇస్తాను అన్నారు.

### వరి నూర్పు యంత్రం షార్టు

# సర్క్యూట్‌తో ట్రాక్టర్, వరికుప్ప దగ్ధం

## సుమారు 5 లక్షలు ఆస్తి నష్టం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్: మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ సాలిపేట గ్రామంలో ఆదివారం వరి నూర్పుయంత్రం ఇంజన్లో షార్టు సర్క్యూట్ కావడంతో నూర్పిడి సమయంలో ఇంజన్‌తోపాటు సమీపంలో ఉన్న వరిచేను కుప్పలు దగ్ధమయ్యాయి. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన మార్పు భూషనరావుకు చెందిన ఎకరా 30 సెంట్లు విస్తీర్ణంలో గల వరిచేను కోతకోసి కుప్పపెట్టి ఆదివారం నూర్పుకు సన్నద్ధమయ్యారు. అయితే నూర్పు ప్రారంభించిన కొద్ది సమయంలోనే నూర్పు యంత్రం నుంచి మంటలు చెలరేగడంతో అటాసుతున్నెల బాధితులు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడంతో మండలం హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన బల్లి అప్పాలరాజుకు చెందిన ట్రాక్టర్‌తోపాటు నూర్పిడి యంత్రం, వరిచేను, పక్కన ఉన్న అవాల బారికివాడుకు చెందిన గడ్డికుప్పలు దగ్ధమయ్యాయి. అయితే గ్రామస్థులు సమాచారం మేరకు స్థానిక అగ్నిమాపక శకటం సంఘటన స్థలానికి చేరుకొంది, అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని, సుమారు రూ. 5లక్షలు ఆస్తి నష్టం జరిగిందని సంబందిత అధికారులు అంచనాలు వేశారు.

# తెలుగుజాతి తలరాత మార్చేది చంద్రబాబు..



నరసన్నపేట ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి శ్రేణులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు బగ్గ రమణమూర్తి. తెలుగుజాతి తల రాతను మార్చే విధంగా ఆలోచనలు ఉంటాయని, నిత్య నూతన ఆలోచనలతో తెలుగు ప్రజలందరి అభ్యున్నతికి 75 సంవత్సరాల వయసులో కూడా 25 సంవత్సరాల యువకుడి ఆలోచనలతో రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గొట్టిపల్లి వృద్ధాశ్రమం అనాధలకు అన్నదానం కార్యక్రమంలో పాల్గొని వృద్ధుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నరసన్నపేట కూటమి, నాయకులు రోనంకి కృష్ణంనాయుడు, బైరి భాస్కరరావు, మిరియాపల్లి అప్పలనాయుడు, గొద్దు చిట్టిబాబు, సాసుపల్లి కృష్ణబాబు , ఊన్న రాజేశ్వరి, కింజరాపు రామారావు, షణ్ముఖ రెడ్డి, చిరంజీవి రావు, విశ్రాంత ఎమ్మార్వో లింగరాజు, తపోవనం వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు గుడ్ల నాగరాజు, టిడిపి , కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, ఉన్నతి కార్యక్రమం.



అనకాపల్లి, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్: జిల్లాలోని అన్ని ప్రభుత్వ, అనుబంధ యాజమాన్యాల పాఠశాలల్లో విద్యార్థుల నమోదులు, తరగతుల ఉన్నతి (ప్రమోషన్) కార్యక్రమంను వెంటనే చేపట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఒక ప్రకటనలో కోరారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బృందాలుగా ఆయా పాఠశాలల ప్రాంతాల్లో వెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాల నుంచి ఒకటో తరగతిలోకి, ఐదవ తరగతి కోర్సు పూర్తయిన వారిని సమీప ప్రభుత్వ, అనుబంధ యజమాన్యాలకు చెందిన ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఆరో తరగతికి, అలాగే ఉన్నత పాఠశాలలో ఎనిమిది ఉత్తీర్ణులైన వారిని తొమ్మిదో తరగతి లోకి, 10 వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారిని ఇంటర్మీడియట్, ప్లస్ వన్ తరగతులలో చేర్పించాలని ఆదేశించారు.

# సూది కొండ భూకబ్జాలపై గళం విప్పిన మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు.

**ఆక్రమణదారులే మాపై బురద జల్లుతున్నారు.**

**పలసలో బుల్డోజర్ రాజ్యాంగం నడుస్తుంది.**

**మాజీ మంత్రి డాక్టర్ సిధిరి అప్పలరాజు**



పలాస ఏప్రిల్ 20 మేజర్ న్యూస్:కాశీబుగ్గ పురపాలక సంఘం 19వ వార్డు సూది కొండ స్థలాలను స్ధానిక వైసీపీ నాయకులు భూకబ్జాలకు పాల్పడ్డారని ఇటీవల తెలుగు దేశం పార్టీ నాయకులు పలువురు ఆరోపించడం పై రాష్ట్ర మాజీమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గళం విప్పారు.ఆదివారం కాశీబుగ్గ పోలీసుల సమక్షంలో సూది కొండ భూకబ్జా ప్రాంతాన్ని వైసీపీ క్యాడర్ తో పాటు పరిశీలించారు. పలాసలో గతవారం రోజులుగా సూదికొండ ఆక్రమాలు,కంకరతవ్వకాలుపై అధికార, ప్రతిపక్ష నాయకులు ఒకరిపై ఒకరు తహసిల్దార్ కు ఫిర్యాదులు చేస్తూ ఆరోపణలు చేసుకుంటున్న నేపద్యంలో సీదిరి అప్పలరాజు సూదికొండ వెళ్లేందుకు తమ పార్టీ నాయకులు తో కలసి స్ధానిక వైసీపీ కార్యాలయం వద్ద సిద్ధం కాగా పోలీసులు ఆయనను అడ్డుకొని హౌస్ అరెస్టు చేయడంతో వైకాపా నాయకులు,పోలీసులు మద్య కొద్ది సేపు వాగ్వివాదం చోటుచేసుకుంది.పోలీసులతో కలసి అప్పలరాజు,తన అనుచరులతో కలసి సూదికోండ వెళ్లి కంకర తవ్వకాలను పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడారు.పలాస సూది కొండ ను నేడు కూటమి ప్రభుత్వం బోడికొండగా మార్చిందని, గతంలో ఇక్కడ తవ్వకాలు జరుగుతుంటే తాము ఆపించగా,ఆ వ్యక్తి అపప్పటిలో వైకాపాలో ఉన్నారని,తవ్వకాలు ఆపేశామనే కక్షతో టిడిపిలో చేసి తమపై ఆరోపణలు చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం 8 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేయగా అందులో పలాసకు మంజూరు కాలేదని,మంజూరు లేని దానికి మంజూరు అయ్యిందంటూ ఎంపి,ఎమ్మెల్యే ప్రకటనలు చేసి ప్రజలను మభ్యపెట్టి 51 సర్వే నెంబర్ లోని రెండు ఎకరాలలో ఉన్న పేదల ఇళ్లు పునాదులను బుల్డోజర్లతో తొలిగించి వారిని నడిరోడ్డు మీదకు ఈడ్చారన్నారు.కంకర తవ్వకాల్లో కేంద్రియ విద్యాలయం కోసం అనుమతులు ఇచ్చామని కలెక్టర్, తహసిల్దార్ ప్రకటనలు చేస్తున్నారని, అనుమతులు ఇవ్వడానికి వారికి ఉన్న అధికారం ఏమిటని ప్రశ్నించారు.కేవలం టిడిపి నాయకులు కంకర అమ్ముకొని కమీషన్లు తీసుకోవడానికే అనుమతులు ఇచ్చి సూదికొండను బోడికొండగా మార్చారన్నారు.తిరిగి తమ పార్టీ కి చెందిన నాయకులు ఆక్రమణలకు పాల్పడినట్లుగా ఫిర్యాదులు చేస్తున్నారని ఫిర్యాదలు చేసిన వారంతా ఆక్రమణదారులేనని అందరూ దొంగలేనని మండి పడ్డారు.51 సర్వే నెంబర్ లో లొడగల కామేశ్వరరావు అనే టిడిపి నాయకుడు 2017లో నాలుగు ఎకరాలు ఆక్రమించి పక్క సర్వే నెంబర్లుతో పేదలకు విక్రయించి రిజిస్టేషన్లు చేశారని అదే విదంగా మరో టిడిపి నాయకుడు కొండే నర్సింహులు అనే వ్యక్తి కొంత మంది పేదలకు పక్కనెంబర్లుతో విక్రయించి పేదలకు అన్యాయం.కొంత మంది కొనుగోలు చేసిన వారు కామేశ్వరరావు కు అడిగితే అందుకు టిడిపి నాయకులు అంతా చెరవులు,కాలువలు,డిపట్టా భూములు ఆక్రమించుకొని విక్రయాలు జరుపతున్నారని వారిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.ఇకపై ప్రతీ సోమవారం పలాసలో జరుగుతున్న అరాచకాలపై గ్రీవెన్స్ లో పెడతామని అధికారులు ఏమి చర్యలు తీసుకుంటారో చూద్దామన్నారు.ఇక్కడ టిడిపి నాయకులు వద్ద కొనుగోలు చేసిన పేదలు నష్టపోయారని వారికి నష్టపరిహారం కాని,ఇళ్ల స్థలాలు కాని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ౧ఈ వ్యవహారంలో తహసిల్దార్ కూడా పెద్ద సూత్రధారిగా ఉన్నారని,తమకంటూ ఒక రోజు వస్తే ఎవరిని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాశీబుగ్గ డిఎస్పీ వి.వెంకట అప్నారావు,పోలీస్ సిబ్బంది,వైకాపా నాయకులు పాల్గొన్నా

# సీఎం చంద్రబాబు జన్మదిన సందర్భంగా భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీ.

**- పాతపట్నం ఎమ్మెల్యే మామిడి.**



పాతపట్నం,ఏప్రిల్ 20 మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి వేడుకలలో భాగంగా ముందుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి నీలమణి దుర్గ అమ్మవారి గుడి వరకు సుమారు 1000 బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం నీలమణి దుర్గ ఆలయంలో 108 కొబ్బరికాయలను కొట్టి చంద్రబాబు నాయుడు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వృద్ధులకు,వికలాంగులకు, యాచకులకు వస్త్రాలను పంపిణీ చేసి పాతపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో రోగులకు పండ్లు,రొట్టెలను పంపిణీ చేశారు అదేవిధంగా సుమారు 500 మందికి ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సుమారు 2000 మందికి పైగా కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే సామాన్యులకు,బడుగు బలహీన వర్గాలకు రాజకీయ, ఆర్థిక, సామాజికంగా అవకాశాలు కల్పించిన ఏకైక పార్టీ దేశంలో ఏదైనా ఉందా అంటే అది ఒక తెలుగుదేశం పార్టీనే అని కొనియాడారు అలాగే సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన నాలాంటి వానికి గుర్తించి గౌరవించి టికెట్ ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించిన ఘనత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబా బునాయుడు తో పాటు పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నాయకులు అభిమానులే కారణమని తెలియజేశారు పాతపట్నం నియోజకవర్గం నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని భరోసా ఇచ్చారు ఈ జన్మదిన వేడుకలకు 5 మండలాలకు చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు,తదితరులు భారీగా హాజరయ్యారు..

# స్వర్ణాంధ్ర ప్రదాత జన్మదినోత్సవ వేడుకలు

మెలియాపుట్టి. ఏప్రిల్ .20.మేజర్ న్యూస్....

స్వర్ణాంధ్ర ప్రదాత, అమరావతి రూపశిల్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ వేడుకలు మెలియాపుట్టి మండల కేంద్రంలో మండల టిడిపి నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మెలియాపుట్టి మూడు రోడ్లు జంక్షన్ వద్ద టీడీపీ నేత, మాజీ ఎంపీపీ సలాన మోహనరావు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గొప్ప ప్రజా పాలన అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. కోట్లాదిమందికి స్ఫూర్తి నిచ్చే అధినేత సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 75 ఏళ్ల వయసు దాటినప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు ఒక యువకుడు మాదిరిగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పని చేస్తున్నారని, కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు భాస్కర్



గౌడ్, ఎరుసు శ్రీనివాస్ రెడ్డి, బసవ పరమేశ్వర రెడ్డి, బసవ భాస్కర్ రెడ్డి,ఇప్పిలి కృష్ణారావు మాస్టారు, బైరిసింగి దినకర్, బైరసింగి లక్ష్మీనారాయణ, ధర్మాన రమేష్ ,రామ్మోహన్, రాజు ,లక్ష్మీనారాయణ ,చౌదరి , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్: టిడిపి అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్ ఆద్వర్యంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలతో స్ధానిక ఎన్టీఆర్ భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేకును కట్‌చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అభిమానులకు, నాయకులకు స్వీట్స్, పండ్లు పంచిపెట్టారు. అంతకు ముందు ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# క్రియాశీలక సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా.

**- జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్.**



నరసన్నపేట ఏప్రిల్ 20 మేజర్ న్యూస్ : జనసేన పార్టీ సభ్యత్వ గుర్తింపు కార్డులను నరసన్నపేట పట్టణంలోని ఒక ప్రైవేట్ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ పార్టీ సభ్యత్వ కార్డులను వాలంటీర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ లేని విధంగా కార్యకర్తల కుటుంబాలకు భరోసా అందించేందుకు పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ఈ సభ్యత నమోదు ద్వారా కార్యకర్తల కుటుంబాలకు గతంలో పదుల సంఖ్యలో చెక్కులను పార్టీ ద్వారా అందజేసినట్లు తెలిపారు. అయితే ఈసారి ఈ సభ్యత నమోదు కార్డుల పంపిణీ కార్యక్రమం నేరుగా కేంద్ర కార్యాలయ సిబ్బంది ద్వారా జరగడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోలాకి మండల అధ్యక్షులు నందుపల్లి దండాసి , నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ వరప్రసాద్ , వీరమహిళ బుజ్జమ్మ క్రియాశీలక వాలంటీర్లు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# రామకోటి నామ పత్రాలు తిరువీధి



సరుబుజ్జిలి, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్

సరుబుజ్జిలి మండలం రొట్టవలస గ్రామం శ్రీరామ ఆనందాశ్రమం వద్ద తారకనామ మహా యజ్ఞం, రామకోటి మహా స్థూప ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా పూజా కార్యక్రమాలను ఆదివారం వైభవంగా ప్రారంభించారు. వేద పండితులు మావుడూరు సుబ్రహ్మణ్యం శర్మ ఆధ్వర్యంలో రిత్వికులు పూజా కార్యక్రమం నిర్వహించారు. భక్తులు లిఖించిన రామకోటి నామ పత్రాలను పురవీధుల్లో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో అనేక గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు. ఊరేగింపు సందర్భంగా జై శ్రీరామ్, జై శ్రీమన్నారాయణ అంటూ భక్తులు ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ ఆనందాశ్రమం నిర్వాహకులు తొత్తిడి వెంకటరమణ స్వామి, విజయమ్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు.



సారవకోట ఏప్రిల్ 20 మేజర్ న్యూస్:

సారవకోట మండలం అడ్డపనస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరైన నాయకులకు, కార్యకర్తలకు కేక్ కట్ చేసి తినిపించి సారవకోట మండలం తరుపున ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతి నిధి ధర్మాన తేజ్ కుమార్ , మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ ,సురవరపు తిరుపతిరావు , సాధు చిన్ని క్రిష్ణ నాయుడు , చీ డి

## ఉపాధి కూలీల సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



కశింకోట, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్: జి భీమవరం గ్రామంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఉపాధి హామీ కూలీలు సమక్షంలో ఆదివారం ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ,కశింకోట మండల పార్టీ అధ్యక్షులు మాజీ అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళి గొంతిన శ్రీనివాసరావు, ఉగ్గిన రమణమూర్తి, కలగా సోమేశ్వర రావు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు అప్పుకొండ అప్పారావు,జి భీమవరం మాజీ సర్పంచ్ లు ద్వారపురెడ్డి సత్తిబాబు, పచ్చి కోర విజయ రామచంద్ర ,మాజీ ఎంపీటీసీలు ముత్తా నాగరత్నం, హనుమంతు సత్తిబాబు పాల సంఘం అధ్యక్షులు రాజబాబు సేనాపతి మహాలక్ష్మి నాయుడు, సారిపల్లి నాని బాబు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



ఆరిలోవ, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన సందర్భంగా 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నల్లని వరలక్ష్మి నీలి అప్పలరాజు కోటేశ్వరరావు సతీష్ అడ్డూరి వెంకటరమణ ఆనందరావు శ్రీరాములు ట్రావెల్స్ రాజు జక్కన్న బత్తిని వెంకట్ భాగ్యరాజు పైడిరాజు అప్పారావు ఓ. పైడిరాజు మనీ మాధవ్ త్రినాధ్ వాసు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని రాజకీయాలకు నిలువుటద్దం గౌతు కుటుంబం.

### ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు.

పలాస,ఏప్రిల్ 20,మేజర్ న్యూస్.మచ్చ లేని రాజకీయాలకు నిలువుటద్దం గౌతు కుటుంబం అని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు అన్నారు.తెలుగు దేశం పార్టీ పలాస నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న గౌతు శిరీష, తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వై వెంకన్న చౌదరి మచ్చలేని నాయకులని,వారిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేద లేదని వజ్జ బాబురావు,టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు,కొండే నరిసింహులు,గాలి క్రిష్ణారావులు హెచ్చరించారు. టిడిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సూదికొండ ఆక్రమణలపై తమ నాయకులకు ఏమి సంభందం ఉందని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు విమర్శలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు.అప్పలరాజు రాజకీయ లబ్దికోసం అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం సరికాదన్నారు.తెదేపా సీనియర్ నేత లొడగల కామేశ్వరరావు మాట్లాడుతూ తాము కొన్ని ప్రాంతాలలో భూములను రైతులు నుంచి కొనుగోలు చేసి విక్రయించుకోవడం సర్వసాధారణమన్నారు. నేను ఎక్కడైనా ఒక్క సెంటు భూమి అమ్మినట్లు కాని వారు నా వల్ల నష్టపోయారని ఎక్కడైనా అభియోగాలు చేసిన సంఘటనలు ఉన్నాయా అని ప్రశ్నించారు.నేటివరకు ఒక్క సెంటు భూమి లేదని 30 సెంట్లు డిపట్టా భూమి ఉండగా అది కోర్టులో ఉందన్నారు.కొండే నర్సింహులు మాట్లాడుతూ నేడు అందరికి అప్పలరాజు దొంగ అంటారని,ఆక్రమణలో పెద్ద దొంగ అప్పలరాజే నని అన్నారు.తాను 51 సర్వే నెంబర్ లో పక్క సర్వే నెంబర్ వేసి విక్రయాలు చేశానని ఆరోపించారని వాటిని రుజువు చేయగలరా అని ప్రశ్నించారు.దీనిలో మా నాయకులుపై ఎందుకు నిందలు వేస్తున్నారని,మరో సారి ఇలా జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. వజ్జ బాబూరావు,గాలి క్రిష్ణారావు మాట్లాడుతూ పలాసలో కేంద్రీయ విద్యాలయం కావాలనే




ఉద్దేశ్యంతో మంచి స్థలాన్ని గుర్తించి రాజకీయాలకు ఆతీతంగా ఆక్రమణాలు తొలిగించాలని ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చారన్నారు.డాక్టర్ సీదిరి అప్పలరాజు చదువుకున్న వ్యక్తిగా కలెక్టర్,తహసిల్దార్ లకు మీరు ఎవరు అని నీచంగా మాట్లాడడం సరికాదన్నారు మా ఎమ్మెల్యే శిరీష పట్టుబట్టి మంత్రులు, నాయకులకు ఒప్పించి ఈ కేంద్రీయ విశ్వవిద్యాలయం మంజూరు చేయించారన్నారు. ఇంకా పలు అభివృద్ధి పనులు మా ఎమ్మెల్యే చేపడతారని దానికి మీరు ప్రోత్సహించి హుందాగా నడుచుకోని ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలని హితవు పలికారు.మా నాయకులకు చెడు చేద్దామని తలిస్తే నువ్వే చెడు అయిపోతావని,మంత్రిగా గత ఐదేళ్లు తాగునీరు,సాగునీరు అందించలేకపోయావని ఎద్దేవా చేశారు.ఇక్కడ ఆక్రమణలు ఉన్నాయని తెలిస్తే మీ హయాంలో ఎందుకు తొలిగించలేకపోయావని ప్రశ్నించారు. బాధితులు తమ నాయకురాలు ఎమ్మెల్యే గౌతు శిరీష వద్దకు వద్దకు వచ్చి అన్యాయానికి గురయ్యామని చెబితే ప్రభుత్వంతో మాట్లాడి ప్రతీ ఒక్కరికి మూడు సెంట్లు ఇప్పిస్తానని హామి ఇచ్చారని మా నాయకురాలు రాజకీయాలకు అతీతంగా అందరికి న్యాయం చేస్తూ సుపరిపాలన అందిస్తున్నారని,వారిపై నిందలు వేయడం సరికాదని,చదువుకున్న వ్యక్తిగా హుందాగా ప్రవర్తించడం నేర్చేకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో బడ్డ నాగరాజు,నప్ప నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఆర్కే మోడల్ ఇంగ్లీష్ మీడియం

## స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



పరవాడ ,ఏప్రిల్ 20, మేజర్ న్యూస్:

నలుగురికి విద్యా ను అందించడం ఎంతో మంచి పని అని జడ్పిటిసి పైల సన్యాసిరాజు అన్నారు. ఆదివారం మండలంలో గల పెదముసిడివాడ ఆర్కే మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న .జడ్పిటిసి సన్యాసిరాజు, కసింకోట ఏపీ ఈపీడీసీఎల్ ఇ ఇ రామకృష్ణ, ఎంఈఓ శైలజ లను కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ మల్లిక లు వారిని సన్మానించారు .ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ చక్కటి విద్యాబోధన అందిస్తున్న ఆర్కే మోడల్ స్కూల్ మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో విద్య నేర్చుకోవాలని అన్నారు. భవిష్యత్తులో కలెక్టర్ ,ఎస్పీ ,డాక్టర్ , ఇంజనీర్ ,వంటి ఉన్నత పదవులను అధిరోహించి తాము చదువుకున్న పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తేవాలని అన్నారు .అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. పాఠశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న పెదముసిడివాడ ఆర్కే మోడల్ స్కూల్ ప్రాంగణమంతా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు తో నిండిపోయింది.పాఠశాల నిర్వహకులు వార్షికోత్సవ వేడుకలకు వచ్చిన వారందరికీ ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. పాఠశాలలో క్రమశిక్షణతో పనిచేసిన ఉపాధ్యాయులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మల్లిక ఉపాధ్యాయులు శైలజ , దీపిక,జోష్నా, గిరిజ, మంగ, మోహిని, సంజీవిని ,లావణ్య, త్రివేణి తదితరులతో పాటు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 81 వ ఉచిత హోమియో మెడికల్ క్యాంప్



భీమునిపట్నం, ఏప్రిల్ 20, మేజర్ న్యూస్ : స్థానిక కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 81వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపు లో 95మందికి పరీక్షలు నిర్వహించి ఉచితముగా హోమియో మందులు ఇవ్వడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి జగన్నాధ రావు, టి. జె. మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కే.ఎస్.ఎన్.మూర్తి, కె చంద్ర శేఖర్, కే వి భానోజిరావు, , కే. శ్రీనివాసరావు,మరియు ఫౌండేషన్ సభ్యులు వి రాంబాబు , వి. శ్రీనివాసరావు,ఎం శంకర్, గంధ రాము, ఎన్. కిషోర్, వి. లక్ష్మణ్, మొకర గోవింద్, ధర్మాన అప్పలనాయుడు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఉషా విద్యానికేతన్ కస్పాండెంట్ కుమారుడు వివాహ వేడుకలు



ఆనందపురం ఏప్రిల్ 20 మేజర్ న్యూస్

ఆనందపురం మండల కేంద్రమైన ఆనందపురం ఉషా విద్యానికేతన్ కరస్పాండెంట్ చందక పాండురంగ కుమారుడు ఆదిత్య వివాహ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బీపీ కల్లాలు రోడ్లో శుభశ్రీ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ విహార వేడుకలకు నియోజవర్గంలో గల రాజకీయ ప్రముఖులు, నాయకులు,వ్యాపారవేత్తలు, విద్యాసంస్థల అధిపతులు, పాత్రికేయ బృందం పాల్గొని వివాహ దంపతులైన ఆదిత్య యువశ్రీలను ఆశీర్వదించారు.